Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
గురువారం, జూలై 10, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## నాగ్‌పూర్ వరదల్లో ఒక్కరు మృతి.. బాలుడి గల్లంతు

మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలో భారీ వర్షాలు పెను ఉత్పాతానికి దారితీశాయి. బుధవారం వేర్వేరు ఘటనలలో ఓ వ్యక్తి ఆకస్మిక వరదలలో కొట్టుకుపోయాడు, 18 సంవత్సరాల బాలుడు మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. నాగ్‌పూర్ జిల్లాలో భారీ వర్షాలతో 71 గ్రామాలకు ఇతర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి. ప్రజలు నిర్వాసితులు అయ్యారని అధికారులు నిర్ధారించారు. నాగ్‌పూర్, వార్ధా జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.ప్రజలు అప్రమత్తతో ఉండాలని అధికారుల సూచించారు. మహారాష్ట్రలో పలు ప్రాంతాలలో భారీ లేదా ఓ మోస్తరు వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ తెలిపింది. నాగ్‌పూర్‌కు దగ్గరిలోని బోరాగావ్ గ్రామంలో 35 సంవత్సరాల అనిల్ హనుమంత్ పనపట్టే ఉదయం పొంగిపొర్లిన ప్రవాహ ఉధృతికి కొట్టుకుపోయి చనిపోయాడు. ఇక ఉప్పల్‌వాడిలో ఓ కాలువ పొంగిపొర్లడంతో 18 సంవత్సరాల బాలుడు కార్తీక్ శివశంకర్ లాడ్సే నీటి వేగానికి కొట్టుకుపోయాడు. జాడ తెలియకుండా ఉన్నాడు.



# బరాజ్‌లు కూలితే బాధ్యులెవరు?

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మేడిగడ్డ నుంచి నీళ్లు తరలించాలని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు

కానీ కాళేశ్వరం కట్టడాలు ప్రమాదకరంగా ఉన్నట్టు ఎన్డీఎస్‌ఏ తేల్చింది

వాటిలో నీళ్లు నింపితే కూలిపోయే ప్రమాదం ఉంది...

44 గ్రామాలు,సమ్మక్క బరాజ్ కొట్టుకుపోతాయి

హైదరాబాద్: 'మేడిగడ్డ బరాజ్ నుంచి నీళ్లను ఎందుకు ఎత్తిపోయడం లేదని బీఆర్ఎస్ నేతలు పదేపదే ఆరోపణలు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల డిజైన్లు, నిర్మాణం, నిర్వహణలో లోపాలున్నట్టు ఎన్డీఎస్ఏ తేల్చిం ది. ఆ కట్టడాలు ఇంకా ప్రమాదకరంగానే ఉన్నాయని, వాటిలో నీళ్లను నింపవద్దని సూచించింది. బరాజ్‌లలో నీళ్లు నింపితే అవి కూలిపోయి దిగువన ఉన్న 44 గ్రామాలతో పాటు సమ్మక్క సారక్క బరాజ్ కొట్టుకుపోతాయ్. భద్రాచలం ఆలయం, పట్టణం ప్రమాదాన్ని ఎదుర్కొంటుంది. బరాజ్‌లు కూలితే ఎవరు బాధ్యులు?'అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. ఏపీ కృష్ణా జలాల అక్రమ తరలింపు, తప్పుడు నిర్ణయంతో తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణం అనే అంశాలపై బుధవారం ప్రజాభవన్‌లో ఆయన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం మాట్లాడారు. 'రూ.38 వేల కోట్ల అంచనాలతో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల కక్కుర్తితో రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు

(మిగతా 2వ పేజీలో)

# ఫామ్‌హౌస్‌కే వస్తా

ప్రాజెక్టులపై ఎర్రవల్లిలోనే చర్చిద్దాం

అక్కడే మాక్ అసెంబ్లీ నిర్వహిద్దాం.. మంత్రులందరినీ పంపిస్తా

కాదు..కూడదంటే నేను కూడా వస్తా నాకేమీ భేషజాలులేవు..

కెసిఆర్ నాకంటే సీనియర్ ఆయన ఆరోగ్యంగా ఉండాలి..

ప్రజలకు ఉపయోగపడాలి అసెంబ్లీలో చర్చకు వస్తానన్నా సిద్ధమే

సభను హుందాగా నడుపుతానని హామీ ఇస్తున్నా

ఎవరి గౌరవానికీ భంగం కలిగించం

తేదీ,సమయం కెసిఆర్ నిర్ణయించి చెప్పాలి

నదీజలాల్లో రాష్ట్ర హక్కులను వదులుకోం



కృష్ణా నదీ జలాల ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్:కృష్ణా,గోదావరి నదీ జలాలవినియో గం, తెలంగాణ హక్కులపై కూలంకషంగా అసెంబ్లీ వేదికగా చర్చించేందుకు ప్రతిపక్ష నాయకుడు కెసిఆర్‌కు అభ్యంతరం ఏదైనా ఉంటే ఆయన ఉండే ఎర్రవల్లి ఫామ్ హౌజ్ వద్దకు వెళ్లి చర్చించేందుకు త నకు ఎలాంటి అభ్యంతరం లేదని ముఖమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తాజా గా సవాల్ విసిరారు. బుధవారం జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో కృష్ణా నదీ జలాల పవర్ పాయింట్ ప్ర జెంటేషన్ లో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షనేత హెూదా లో కెసిఆర్ అసెంబ్లీ స్పీకర్ కు లేఖరాస్తే శాసనసభ సమావేశాలు ఎప్పుడైనా ఏర్పాటుచేసి చ ర్చించేందుకు సిద్దంగా ఉన్నమని స్పష్టం చేశారు. సుధీర్ఘంగా నల భై ఏళ్ల రాజకీ య అనుభవం కలిగిన కెసిఆర్ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుంటాం, ఆయనసూచనలు తెలంగాణకు ప్ర యోజ నం చేకూరుతాయంటే వాటిని స్వీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సి ద్ధంగా ఉందన్నారు. నీటిపారుదల హితవుపలికారు. "పదేండ్లు అధికారంలో కెసిఆర్ ఉన్నారు, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలి, తేదీని ఖరారు చేయండి, మీ ఆరోగ్యం సహకరించకుంటే ఎర్రవల్లిలో చర్చపెట్టండి, మా మంత్రులను, అధికారుల ను పంపిస్తా, అదీ కూడా కాదు కూడదు అంటే ముఖ్యమంత్రిగా నేనే వస్తా" నని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఉ మ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన ప్రాజెక్టుల్లో ఏ ఒక్క ప్రా జెక్టునైనా పూర్తి చేశారా ? కెసిఆర్ సమాధానం చెప్పాలని సిఎం డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయం జరిగిందన్న కెసిఆర్, తెలంగాణ ఏర్పడిన తర్వాత తన పాలనలో పెండింగ్ ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో ఏ ఒక్క పెండింగ్ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం వల్లే రాష్ట్రానికి రావాల్సిన హక్కులు రాకపోగా, ద్రోహం చేశారని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కృష్ణా నదీ జలాల్లో ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు చేసిన అన్యాయం కంటే పదేండ్ల కెసిఆర్ పాలనలో వెయ్యి రేట్లు తెలంగాణకు నష్టం జరిగిందని దుయ్యబట్టారు. దీనికి శిక్షించాల్సిన పరిస్థితి వస్తే ఉమ్మడి రాష్ట్ర పాలకులను ఒక్క కొరడా దెబ్బ కొట్టాల్సి వస్తే, పదేండ్లు పాలించిన కెసీఆర్ ను వంద కొరడా దెబ్బలు కొట్టాల్సి వస్తుందన్నారు.

### మాపై బురదచల్లే ప్రయత్నం

రాష్ట్రానికి రావాల్సిన నీటి హక్కుల కోసం తమ ప్రభుత్వం పోరాటం చేస్తుంటే తమనిజాయితీపై బురద చల్లే ప్రయత్నం బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని సిఎం మండిపడ్డారు. బేసిన్లు లేవు, భేషజాలు లేవని గతంలో కెసిఆర్ చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ ఆ విధంగా ఆయన ఎలా మాట్లాడుతారని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అంతర్జాతీయ జలవిధానం ప్రకారంగా ఒక బేసిన్‌లో అవసరాలు తీరిన తర్వాతనే మరొక బేసిన్‌లోకి నీటిని తీసుకువెళ్లాలని చెబుతోందన్నారు. పక్కరాష్ట్రం పక్షాన వకాల్తా పుచ్చుకోవడానికి కెసిఆర్ ఏమైనా వారికి పాలేరుగా మారారా ? అని

(మిగతా 2వ పేజీలో)

## కలిసి సాగుదాం.. ప్రగతి సాధిద్దాం..



నమీబియాకు ప్రధాని మోదీ పిలుపు

పార్లమెంట్ సంయుక్త సమావేశంలో ప్రసంగం



## హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ అరెస్టు

# నిజాలు చెప్పే దమ్ము లేదు

పీపీటీల పేరిట అజ్ఞానాన్ని చాటుకున్న సీఎం, మంత్రులు

ఎన్నిసార్లు వాస్తవాలు చెప్పినా.. అవే తప్పుడు మాటలు

చర్చకు పిలిచే దమ్ము లేక ప్రజాభవన్‌లో సొంత సమావేశం

గౌరవానికి భంగం
కలిగించినందుకు ప్రివిలేజ్ మోషన్ ఇస్తాం: హరీశ్



హైదరాబాద్: సాగునీటి రంగంపై చర్చకు రావాలంటూ రంకెలు వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాభవన్‌లో బుధవారం నిర్వ హించిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌కు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఎందుకు ఆహ్వానించలేదని మాజీ మంత్రి టి.హరీశ్‌రావు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను ఆహ్వానించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని మండిపడ్డారు. సభ్యుల హక్కులకు భంగం కలిగించినందుకు స్పీకర్, శాసనమండలి చైర్మన్‌కు ప్రివిలేజ్ మోషన్ ఇస్తామని హరీశ్‌రావు ప్రకటించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అబద్ధాల పుట్ట అంటూ బుధవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం సవాలులో నిజాయితీ ఉంటే బీఆర్ఎస్‌ను కూడా ఆహ్వానించి ఉండేవారన్నారు. 'ఐదు దశాబ్దాలుగా తెలంగాణ నీటి హక్కులను కాలరాసి, గోదావరి, కృష్ణాలో తెలంగాణ వాటాను ఆంధ్రకు అప్పజెప్పిన కాంగ్రెస్‌ను కొట్టేందుకు

(మిగతా 2వ పేజీలో)



# గుజరాత్‌లో ఘోరం

కుప్పకూలిన వడోదర-ఆనంద్ వంతెన

నదిలో పడి 13 మంది సజీవ సమాధి.. పలువురికి గాయాలు

నదీప్రవాహంలో కొట్టుకుపోయిన పలు వాహనాలు

ముమ్మరంగా కొనసాగుతున్న గాలింపు చర్యలు

# కల్తీ కల్లుకు మరో నలుగురు బలి

ఆరుకు చేరిన మృతుల సంఖ్య.. ఆస్పత్రుల్లో 32 మందికి చికిత్స

వీరిలో నలుగురి పరిస్థితి విషమం .. కల్లు దుకాణం నిర్వాహకుల అరెస్టు

బాధితులను పరామర్శించిన మంత్రి జూపల్లి

హైదరాబాద్: కల్తీ కల్లు మృతులు, బాధితులు అంతకంతకూ పెరుగుతున్నారు. కూకట్‌పల్లి, హైదర్‌నగర్ కల్లు దుకాణాల్లో కల్తీ కల్లు సేవించినవారిలో మూడు రోజుల క్రితం ఇద్దరు మరణించగా, బుధవారం మరో నలుగురు మృతిచెందారు. బాధితుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. బుధవారం రాత్రి వరకు 31 మంది నిమ్స్‌లో, రామ్‌దేవ్‌రావ్ ఆస్పత్రిలో ఒకరు చికిత్స పొందుతున్నారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. కల్తీ కల్లు తాగి బొజ్జయ్య, నారమ్మ అనే వ్యక్తులు సోమవారం మృతిచెందిన విషయం తెలిసిందే. బుధవారం సీతారాం (47) అనే వ్యక్తి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. హైదర్‌నగర్‌కు చెందిన స్వరూప (61) సాయంత్రం

(మిగతా 2వ పేజీలో)



వాయిస్ టుడే

గురువారం,
జూలై 10, 2025

## హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ అరెస్టు

హైదరాబాద్ : సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్), హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ)మధ్య జరిగిన వివాదం కొత్త మలుపు తిరిగింది. ఈ వివాదంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రావుతో పాటు మరొకరిని సిఐడి అధికారులు బుధవారం అదుపులోకి తీ సుకున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఐపిఎల్ మ్యాచుల సం దర్భంగా ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సిఎ మధ్య టికెట్ల విక్రయంలో వి వాదం నెలకొన్న విషయం తెలిసిందే. మ్యాచ్ సందర్భంగా తమ కు టికెట్స్ కేటాయిం చలేదని సన్ రైజర్స్ టికెట్ కౌంటర్‌కు హెచ్‌సిఎ తాళం వేసింది. దీనిని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్రంగా పరిగణించింది. తాము హైదరాబాద్‌లో నిర్వహించే మ్యాచ్‌లను రద్దు చేసుకుంటామని ప్రకటించింది. దీంతో ఈ ఘటనపై విజిలెన్స్ ఎంక్వయిరీకి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యజమాన్యాన్ని హె చ్‌సిఎ అధ్యక్షుడు ఇబ్బందులకు గురిచేసినట్లు దర్యాప్తు లో నిర్ధారణ అయినట్టు తెలిసింది. ఎస్ఆ ర్‌హెచ్ యాజమాన్యం పది శాతం టికెట్లను మాత్రమే హెచ్‌సిఎకు ఉచితంగా కేటాయి ంచింది. దీనికి అదనంగా మరో 10 శాతం టికెట్లు కావాలని హెచ్‌సిఏ డిమాండ్ చేయ గా అధికారికంగా హెచ్‌సిఎ ద్వారా కోరితే టికెట్లు ఇచ్చేందుకు ఎస్ఆర్‌హెచ్ అంగీక రించింది. అయితే అనధికారికంగా తనకు వ్యక్తిగతంగా పది శాతం టికెట్లు కావాలని జగన్మోహన్ డిమాండ్ చేసినట్టు దర్యాప్తులో తేలినట్టు సమాచారం. మొత్తంగా 30 శాతం టిక్కెట్లు కావాలని సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను హెచ్‌సిఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు బెదిరించినట్లు తేలింది. దీంతో మ్యాచ్‌ల సందర్భంగా జగన్మోహన్‌రావు తమను ఇబ్బందులకు గురిచేశారని సన్ రైజర్స్ ఆరోపించింది. మ్యాచ్ సందర్భంగా విఐపి గ్యాలరీలకు హెచ్‌సిఏ తాళాలు వేసి ఇబ్బందులకు గురి చేసిన విషయం కూడా వాస్తవమేనని విజిలెన్స్ విచారణలో తేలింది. దీంతో హెచ్‌సిఎపై చర్యలకు విజిలెన్స్ సిఫారసు చేసింది. హైదరాబాద్ లో రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంను ఐపీఎల్ మ్యాచ్ నిర్వహించడానికి హెచ్‌సిఎకు ఒక్కో మ్యాచ్‌కు రూ. కోటి చెల్లించినప్పటికీ తమను ఇబ్బందులకు గురి చేయడం పట్ల జగన్మోహన్‌రావు పై సన్ రైజర్స్ ఫిర్యాదు చేయడం, దీనిపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించడం, అది తన దర్యాప్తు పూర్తి చేసి సిఐడికి అప్పగించడంతోవారి దర్యాప్తు ఆధారంగా సిఐడి అధికారులు జగన్మోహన్ రావుతో పాటు మరొకరిపై కేసు నమోదు చేసిఅరెస్టు చేసినట్టు పేర్కొన్నారు. ఇదే వివాదం కాకుండా హెచ్‌సిఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావు పలు వివాదాల్లో ఇరుక్కున్నారు. ఈయన ఎన్నికపై కూడా కోర్టులో పిటిషన్లు దాఖలు అయిన విషయం తెలిసిందే.

## నిజాలు చెప్పే దమ్ము లేదు

ఎన్ని కొరడాలైనా సరిపోవు. బనకచర్ల ద్వారా ఏపీకి గోదావరి, కృష్ణా నీళ్లను ధారాదత్తం చేసేందుకు కుట్రలు చేస్తున్న సీఎం రేవంత్‌ను ఎన్ని కొరడా దెబ్బలు కొట్టాలో చెప్పాలి. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ పేరిట కాంగ్రెస్ చెబుతున్న అబద్ధాలతో సీఎం రేవంత్, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ తమ అజ్ఞానాన్ని మరోమారు బయటపెట్టుకున్నారు. ప్రతిపక్షాల మీద నిందారోపణలు చేయడానికి ఇంత నీచమైన స్థాయికి దిగజారడాన్ని చూసి తెలంగాణ సమాజం అసహ్యించుకుంటోంది. సీఎం, మంత్రులు చెబుతున్న అబద్ధాలను అసెంబ్లీ లోపలా, బయటా అనేకసార్లు సాక్ష్యాధారాలతో సహా వివరించాం. అయినా కుక్క తోక వంకర అన్నట్టు పదే పదే చెప్పిన అబద్ధాలు చెబుతూ నిజాలుగా భ్రమింపచేసే కుట్రలకు పాల్పడుతుండటం సిగ్గుచేటు'అని హరీశ్ విమర్శించారు.

### పాలమూరు-రంగారెడ్డిపై కుట్రలు

'ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కనబెట్టి రంగారెడ్డి, నల్లగొండ ప్రాంతాలను విస్మరించామని విభజన చట్టం చూపుతూ రేవంత్ తప్పుదోవ పట్టిస్తున్నాడు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా 12.30 లక్షల ఆయకట్టుకు నీళ్లు ఇచ్చే విషయం గురించి దాచిపెట్టే కుట్ర చేస్తుండు. ఉమ్మడి రాష్ట్రంలో 50 లక్షల ఎకరాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు ఇచ్చిందని పచ్చి అబద్ధాలు చెబుతున్న రేవంత్‌రెడ్డి దమ్ముంటే ఆధారాలు బయటపెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్లనే ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టు మూలనపడింది. ప్రాణహిత-చేవెళ్ల తరహాలోనే మేడిగడ్డ ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకుండా పండ బెడుతున్నారు. కేవలం 7 టీఎంసీల సామర్థ్యమున్న జూరాలపై అదనంగా రోజుకు 2 టీఎంసీలు ఎత్తిపోసే పాలమూరు ప్రాజెక్టు భారం మోపడం సాధ్యం కాదని రేవంత్‌రెడ్డికి తెలియదా.. కృష్ణా జలాల్లో 299:512 వాటాకు రాష్ట్రం ఏర్పడక ముందే ఒప్పుకొని కాంగ్రెస్ మరణ శాసనం రాయడం వల్లే తెలంగాణ శిక్ష అనుభవిస్తోంది'అని హరీశ్‌రావు మండిపడ్డారు.

## కల్తీ కల్లుకు మరో నలుగురు బలి

4 గంటలకు మృతి చెందగా, సాయిచరణ్ కాలనీకి చెందిన మౌనిక (24) సాయంత్రం 6 గంటలకు మరణించింది. రాత్రి 8 గంటలకు నారాయణ అనే వ్యక్తి రామ్‌దేవ్ రావ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గాంధీ ఆస్పత్రిలో చేరిన విజయ్, కృష్ణయ్య అనే బాధితులను మెరుగైన చికిత్స కోసం నిమ్స్‌కు తరలించినట్లు గాంధీ ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్‌కుమార్ తెలిపారు. నిమ్స్‌లో మోహనప్ప, పెంటయ్య, యాదగిరి, రాములు అనే బాధితులు ఇప్పటికే వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. మాధవి, యోబు, నర్సింహ, దేవదాసు, గోవిందమ్మ, లక్ష్మీ, కోటేశ్వరరావు, పోచమ్మ,ప్రమీల తదితరులకు వైద్యం అందిస్తున్నట్లు నిమ్స్ వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో కల్తీ కల్లు విక్రయించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు. బుధవారం ఆయన ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. కల్తీ కల్లు సరఫరా చేసినవారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కల్తీ కల్లును పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపామని, నివేదికలు వచ్చాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు. బాధితుల్లో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని, మిగతావారు కోలుకుంటున్నారని నిమ్స్ జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డా.ఎంవీఎస్ సుబ్బలక్ష్మి తెలిపారు. బాధితులను ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## గుజరాత్‌లో ఘోరం

వడోదర: ప్రధాని నరేంద్ర మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఘోర ప్రమాదం జరిగింది. దాదాపు నాలుగు శతాబ్దాల క్రితంనాటి పాత వంతెన కుప్పకూలిన ఘటనలో 13 మంది వాహనదారులు జలసమాధి అయ్యారు. నదీప్రవాహంలో పడి ప్రయాణికులతోసహా ట్రక్కులు, వ్యాన్‌లు, ఆటో, ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోయాయి. దీంతో ఎన్‌డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టారు. మరణాల సంఖ్య పెరిగే అవకాశముందని అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం 7.30 గంటలకు వడోదర జిల్లాలోని మహీసాగర్ నదిపై నిర్మించిన గంభీర వంతెన కూలడంతో ఈ ఘోరం జరిగింది. పద్రా పట్టణ సమీపంలో నిర్మించి ఈ వంతెన కూలడంతో వడోదర, ఆనంద్ నగరాల మధ్య సంబంధాలు పూర్తిగా తెగిపో యాయి. నదీ ప్రవాహంలో నిర్మించిన రెండు పిల్లర్ల మధ్యలోని శ్లాబులు పూర్తిగా కుప్పకూలడంతో ప్రమాదతీవ్రత ఎక్కువగా ఉందని వడోదర రూరల్ ఎస్పీ రోహన్ ఆనంద్ చెప్పారు. నదిలో పడగా నే కొందరిని స్థానికులు కాపాడారు. రక్షించిన వారిలో గాయాలపాలైన వారిని ఆస్పత్రులకు తరలించారు. బ్రిడ్జ్ కూలడంతో ఒక ట్యాంకర్ కొనకు వేలాడుతూ ప్రమాదకరంగా మారింది. దీంతో 4 గంటలపాటు శ్రమించి వెనక్కిలాగారు. కానీ అందులోని డ్రైవర్ ఆచూకీ గల్లంతైంది.

### బిడ్డను కాపాడాలంటూ తల్లి రోదన

బ్రిడ్జి కూలినప్పుడు కొన్ని వాహనాలు నది ప్రవాహం మధ్యలో పడి కొట్టుకుపోతే మరికొన్ని ఒడ్డు వైపున పడిపోయాయి. అప్పుడు ఒక ప్రయాణికుడు కారుతోసహా నదినీటిలో చిక్కుకు పోయాడు. అతని తల్లి మాత్రం క్షేమంగా బయటపడింది. నడుం లోతు ఉన్న నీటిలో నిలబడి ఒడ్డు వైపున్న స్థానికులను తల్లి ఏడుస్తూ వేడుకుంటున్న వీడియో చూపరులను కంటతడి పెట్టించింది. "నా బిడ్డ ఇందులో ఇరుక్కుపోయాడు.

# బరాజ్‌లు కూలితే బాధ్యులెవరు?



నిర్మించింది. నీటి లభ్యత లేదని సీడబ్ల్యూసీ చెప్పడం వల్లే తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు బరాజ్‌ను తరలించినట్టు బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వాదనలో నిజం లేదు. నీటి లభ్యత లేదని సీడబ్ల్యూసీ చెప్పలేదు. ప్రాణహిత కింద 16.4 లక్షల ఎకరాలకు సాగునీరు అందేది. అదనంగా 2 లక్షల ఎకరాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టి వ్యయాన్ని నాలుగింతలు పెంచారు. ఐదేళ్లలో మేడిగడ్డ నుంచి 165 టీఎంసీలను గత ప్రభుత్వం తరలించింది. ఏడాదికి సగటున 13 టీఎంసీలతో కొత్తగా 1.4 లక్షల ఎకరాలకే సాగునీరు అందించింది..'అని ఉత్తమ్ చెప్పారు.

### బీఆర్ఎస్ పాలనలోనే ఏపీ సామర్థ్యం పెరిగింది..

'ఉమ్మడి రాష్ట్రంతో పోల్చితే బీఆర్ఎస్ పాలనలోనే శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి ఏపీ అక్రమ నీటి తరలింపు సామర్థ్యం రోజుకు 47,850 క్యూసెక్కుల (4.1 టీఎంసీలు) నుంచి 1,11,400 క్యూసెక్కుల (9.6 టీఎంసీలు)కు పెరిగింది. 2019 మే, 2020 జనవరి, జూన్‌లో నాటి ఏపీ సీఎం జగన్, తెలంగాణ సీఎం కేసీఆర్‌తో గోదావరి, కృష్ణా జలాల వినియోగంపై జరిపిన చర్చల ఫలితమే ఇది.

2004%-% 14 మధ్యకాలంలో ఉమ్మడి ఏపీలో శ్రీశైలం నుంచి ఏపీ బేసిన్ వెలుపలి ప్రాంతాలకు మొత్తం 727 టీఎంసీలను తరలించుకుపోగా, తెలంగాణ ఏర్పడ్డాక బీఆర్ఎస్ పాలనలో 2014%-%2023 మధ్యకాలంలో ఏకంగా 1,200 టీఎంసీలను తరలించుకుపోవడం నిర్ఘాంతపరిచే అంశం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 2024%-%25లో 286 టీఎంసీల కృష్ణా జలాలను వినియోగించాం. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పోల్చితే ఇదే అత్యధికం. బీఆర్ఎస్ పాలనలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యం 44 వేల క్యూసెక్కుల నుంచి 92 వేలకు, మల్యాల లిఫ్టు సామర్థ్యం 3,850 క్యూసెక్కుల నుంచి 6 వేలకు, ముచ్చుమర్రి లిఫ్టు సామర్థ్యం 3,850 క్యూసెక్కుల నుంచి 6,300 క్యూసెక్కులకు పెరిగింది. రాయలసీమకు రోజూ 12,600 క్యూసెక్కుల (1.09 టీఎంసీలు)ను అక్రమంగా తరలించుకునే సామర్థ్యాన్ని ఏపీ పెంచుకుంది..'అని ఉత్తమ్ వివరించారు.

### 34% నీళ్లు చాలని రాసిచ్చారు..

'బచావత్ ట్రిబ్యునల్ ఉమ్మడి ఏపీకి గంపగుత్తగా కేటాయించిన 811 టీఎంసీల కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు (34 శాతం) సరిపోతాయంటూ, ఏపీకి పదేళ్ల పాటు 512 టీఎంసీలు (66 శాతం) ఇచ్చేందుకు.. 2016 సెప్టెంబర్‌లో జరిగిన తొలి అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో నాటి సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌లు అంగీకారం తెలిపారు. మా ప్రభుత్వం వచ్చాక సీఎం రేవంత్.. కృష్ణా జలాల్లో మాకు 71 శాతం వాటా ఇవ్వాలని కోరుతూ కేంద్ర జల సంఘానికి లేఖ రాశారు. పరీవాహక ప్రాంతం, సాగుకు యోగ్యమైన భూమి, కరువును పరిగణనలోకి తీసుకుని తెలంగాణకు 575 టీఎంసీలు (71 శాతం), ఏపీకి 236 టీఎంసీలు(29 శాతం) కేటాయించాలని జస్టిస్ బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఎదుట వాదనలు వినిపిస్తున్నాం..'అని మంత్రి తెలిపారు.

### నాగార్జున సాగర్ ఆయకట్టుకు ప్రమాదం

శ్రీశైలం జలాశయంలో 797 అడుగుల లోతు నుంచి నీళ్లను తరలించడానికి ఏపీ చేపట్టిన రాయలసీమ లిఫ్టు స్కిమ్‌తో నాగార్జునసాగర్ ఆయకట్టు ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఉత్తమ్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై రెండు రాష్ట్రాల సీఎంలతో 2020 ఆగస్టు 5న కేంద్రం అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించతలపెట్టగా, ఆ సమావేశాన్ని వాయిదా వేయాలని నాటి సీఎం కేసీఆర్ కేంద్రాన్ని కోరారన్నారు. అప్పట్లో రాయలసీమ లిఫ్టుకు ఏపీ పిలిచిన టెండర్లకు సహకరించడానికే ఈ కుట్ర చేశారని ఆరోపించారు.

# ఫామ్‌హౌస్‌కే వస్తా

సిఎం నిలదీశారు. గోదావరి నదిపై ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మొదలు పెట్టారని, దానికి దివంగత కేంద్ర మంత్రి వెంకటస్వామి కోరిక మేరకు ఆ ప్రాజెక్టుకు డాక్టర్ అంబేద్కర్ పేరు ప్రతిపాదించారని తెలిపారు. అయితే బిఆర్ఎస్ ప్రభుత్వం రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో ఆయకట్టు తొలగించడంతో ఐదు లక్షల ఎకరాల ఆయకట్టు తగ్గిందని వివరించారు. గోదావరి జలాలలను ఏపీ తరలించుకుపోవడానికి బేసిన్లు, భేషజాలు లేవని చెప్పిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, కృష్ణా బేసిన్ కు అనుకుని ఉన్న గోదావరి జలాలను రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు నీరు తరలించకుండా ఎందుకు ఆయకట్టు తొలగించారో ఆయన దీనికి సమాధానం చెప్పాలని సిఎం డిమాండ్ చేశారు. ఎపి వాళ్ల మెప్పు కోసం తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టారని సిఎం ఆరోపించారు. ఆనాడు వాళ్లు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఈరోజు రోడ్డెక్కి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారా అని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ హయాంలో 54 లక్షల ఎకరాలకు నీళ్లిస్తే ఒక ఎకరాకు అయిన ఖర్చు రూ. 93 వేలు కాగా, బిఆర్ఎస్ ప్రభుత్వంలో 15 లక్షల ఎకరాలకు నీళ్లిస్తే ఒక ఎకరాకు నీళ్లివ్వడానికి వాళ్లు చేసిన ఖర్చు రూ.11లక్షలు అని సిఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.

### వారిది వితండవాదం

కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలోనే రాష్ట్రం సర్వం నాశనమైంది అన్నట్లు, మళ్లీ వాళ్లు అధికారంలోకి వస్తేనే బాగుపడుతుందన్నట్టు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక వితండవాదన తీసుకొస్తున్నారని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టులపై చట్టసభల్లో చర్చిద్దామని సూచన చేస్తే సమాధానం లేదన్నారు. కానీ సడన్ గా ఆయనగారు(కెటిఆర్) వచ్చి ఏదేదో మాట్లాడారు, అలాంటి మాటలకు తాను ఎలా సమాధానం చెబుతానో అందరికీ తెలుసు కానీ, వారిలా ఆ స్థాయికి నేను దిగజారలేను అని సిఎం అన్నారు.

### హైదరాబాద్ అవసరాలను చర్చించలేదు

రాజధాని హైదరాబాద్ నగరంలో 20 శాతం ఆంధ్రా ప్రజలు ఉన్నారని, ఆ కోణంలోనైనా కెసిఆర్ హైదరాబాద్ నీటి అవసరాలను చర్చించకపోవడం విచారకరమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. శాశ్వతంగా కృష్ణా పరివాహక ప్రాంత రైతులకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్ కు ఎవరూ ఇవ్వలేదన్నారు. జూరాల నుంచి పాలమూరు రంగారెడ్డికి నీటిని తరలించుకుంటే ఏపీకి అవకాశం ఉండేది కాదన్నారు. తెలంగాణలోకి ప్రవేశించిన వెంటనే కృష్ణా నీటిని ఒడిసిపట్టుకుని ఉంటే రాయలసీమకు నీరు తరలించుకు వెళ్ళే అవకాశం ఉండేది కాదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2011 సంవత్సరంలో పాలమూరు రంగారెడ్డి జిల్లాల్లో సాగునీరు, తాగునీరు సమస్య ఉందన్నప్పుడు అప్పటి సిఎం కిరణ్ కుమార్ రెడ్డి సర్వేకు ఆదేశించారని తెలిపారు. జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు నీటిని తరలించడాన్ని తాను వ్యతిరేకిస్తున్నానన్నారు. తెలంగాణ సరిహద్దుల్లోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోకి వచ్చిన కృష్ణా నీటిని ఒడిసి పట్టుకోకుండా ఆ నీళ్లు ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లోకి వెళ్లడంతో అక్కడి ప్రాజెక్టుల నిర్మాణాలకు సహకరించింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని సిఎం ప్రశ్నించారు. ఆనాడు అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యే చిన్నారెడ్డి సూచించిన ప్రకారం జూరాల నుంచి



తెలంగాణకు నీళ్లు తెచ్చుకుని ఉంటే ఈనాడు ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యేవి కాదన్నారు. తెలంగాణ ప్రజలకు కెసిఆర్ హయాంలో మరణశాసనం రాశారని, విద్యుత్ పరంగా జల విద్యుత్ ఉత్పత్తికి తీవ్రనష్టం వాటిల్లడానికి కూడా కారకులు వారేనని సిఎం ఆరోపించారు.

### తెలంగాణ వాటాలు తేలాలి

మిగులు వరద జలాలను తీసుకెళ్తే అభ్యంతరం ఏమిటని ఎపి సిఎం అంటున్నారు కానీ, వరద జలాల్లో, ఎపి, తెలంగాణ వాటాల లెక్కలు తేల్చాల్సిన అవసరం లేదా అని సిఎం ప్రశ్నించారు. నికర జలాలు, మిగులు జలాలు, వరద జలాల మీద ఏపి, తెలంగాణ రాష్ట్రాలకు ఉన్న హక్కుల మీద మాట్లాడుకుందామని చంద్రబాబు నాయుడుకు సూచించారు. తెలంగాణ ప్రజల తరపున నిలబడే బాధ్యత మాది, మా మంత్రి వర్గానిది అని పునరుద్ఘాటించారు.

### కుల పెద్దల సమక్షంలో మీ సమస్య

మీ కుటుంబంలో సమస్య ఉంటే కుల పెద్దల సమక్షంలో పంచాయితీని తేల్చుకోండి అంతే కానీ, ఈ వీధి బాగోతాలు ఎందుకు ? ఇది మంచి పద్దతి కాదు అని సిఎం హితవు పలికారు. ఈ సందర్భంగా నేపాల్ రాజకుటుంబంలో కాల్పులఘటనను ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

### మేం క్లబ్బులకు, పబ్బులకు దూరం

తనది పబ్బులు, క్లబ్బుల సంస్కృతి కాదని, వాటికి నేను దూరమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. వాస్తవాలను ప్రజలకు అందించడమే తమప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. ప్రజా భవన్ లో సమావేశం ఏర్పాటు చేస్తే బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మా మంత్రి శ్రీధర్ బాబుకు ఫక్షన్ చేసి అభ్యంతరం వ్యక్తం చేయడం పట్ల సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది గడీ కాదు, ఇది ప్రజా భవన్, సమస్యలు చెప్పుకోవడానికి ఎవరైనా ఇక్కడికి రావచ్చు అని తెలిపారు.

### హక్కులను ఎవరికీ తాకట్టు పెట్టం

తెలంగాణ హక్కులను తాము ఎవ్వరికీ తాకట్టు పెట్టమని సిఎం స్పష్టం చేశారు. ఈ విషయాలలో దేవుడు ఎదురొచ్చినా నిటారుగా నిలబడి పోరాడుతామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# కలిసి సాగుదాం.. ప్రగతి సాధిద్దాం..

విండోహెక్: అంతర్జాతీయ వ్యవహారాల్లో ఆఫ్రికా పాత్రను భారత్ గుర్తిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. అధికారం, ఆధిపత్యం ద్వారా కాకుండా, భాగస్వా మ్యం, దౌత్యంతో భవిష్యత్తును నిర్ణయించేందుకు భారత్, నమీబియా కలిసికట్టుగా పని చేయా లని పిలుపునిచ్చారు. బుధవారం రిపబ్లిక్ ఆఫ్ నమీబియా పార్లమెంట్ సంయుక్త సమావేశంలో మోదీ ప్రసంగించారు. ఆఫ్రికా



ఖండం కేవలం ముడి సరుకులకు వనరుగా మిగిలిపోవద్దని.. విలువ సృష్టి, సుస్థిరాభివృద్ధిలో నాయకత్వ పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. రక్షణ రంగంలో ఆఫ్రికాతో సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఇండియా అభివృద్ధి అనుభవాలను నమీబియాతో, ఆఫ్రికాతో పంచుకోవడం గర్వకారణమని చెప్పారు. "ఆఫ్రికాతో బంధానికి 2018లో 10 సూత్రాలు ప్రతిపాదించా. వాటికి కట్టుబడి ఉన్నాం. గౌరవం, సమానత్వం, పరస్పర ప్రయోజనాల ఆధారంగా ఆ సూత్రాలు రూపొందాయి. మనం ఒకరితో ఒకరు పోటీ పడడం కాదు.. ఒకరికొకరం సహకరించుకోవాలి. కలిసికట్టుగా ఎదగడం మన లక్ష్యం కావాలి" అని స్పష్టంచేశారు.

### ఇది క్రికెట్ గ్రౌండ్‌లో వార్మప్

భారత్, నమీబియా మధ్య బలమైన చరిత్రాత్మక, సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయని ప్రధాని మోదీ గుర్తుచేశారు. నమీబియాతో స్నేహ సంబంధాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టంచేశారు. ఇండియాలో చీతాల పునరుద్ధరణ ప్రాజెక్టుకు నమీబియా ఎంతగానో సహకరించిందని అన్నారు. నమీబియాలో తదుపరి తరం శాస్త్రవేత్తలు, డాక్టర్లు, నాయకులకు సహకారం అందిస్తామని ప్రకటించారు. రేడియో థెరపీ మిషన్లు సరఫరా చేయబోతున్నామని వివరించారు. ఇండియా-నమీబియా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 800 మిలియన్ డాలర్లకు చేరిందని, ఇది క్రికెట్ గ్రౌండ్‌లో వార్మప్ మాత్రమేనని, ఇకపై మరింత వేగంగా పరుగులు చేయాలని పిలుపునిచ్చారు. నమీబియాకు తొలి అధ్యక్షురాలిగా ఎన్నికైనందుకు నెటుంబో నంది-ఎన్‌డైత్వాను ప్రధాని మోదీ అభినందించారు. భిన్న నేపథ్యం కలిగిన పౌరుల ఎదుగుదలకు నమీబియా రాజ్యాంగం చక్కటి తోడ్పాటు అందిస్తోందని ప్రశంసించారు. భారత రాజ్యాంగం సమానత్వం, స్వేచ్ఛ, న్యాయాన్ని బోధిస్తోందన్నారు. ఒక నిరుపేద గిరిజన మహిళ రాష్ట్రపతి అయ్యారంటే అది భారత రాజ్యాంగం గొప్పతనమేనని వ్యాఖ్యానించారు. సాధారణ కుటుంబంలో జన్మించిన తాను ప్రధానమంత్రి అయ్యానంటే అందుకు తమ రాజ్యాంగమే కారణమన్నారు.

### సంబంధాలు బలోపేతం చేసుకుందాం

ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం చేసుకోవాలని, కీలక రంగాల్లో కలిసికట్టుగా పనిచేయాలని, పరస్పరం సహకరించుకోవాలని భారత్, నమీబియా నిర్ణయించుకున్నాయి. ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం భారత ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం నమీబియా చేరుకున్నారు. అధికార లాంఛనాలతో ఆయనకు ఘన స్వాగతం లభించింది. తొలుత స్టేట్‌హౌస్‌లో నమీబియా అధ్యక్షురాలు నెటుంబో నంది%-%ఎన్‌డైత్వాతో మోదీ సమావేశమయ్యారు. డిజిటల్ సాంకేతికత, రక్షణ, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, అరుదైన ఖనిజాలు, విద్య తదితర రంగాల్లో పరస్పర సహకారాన్ని బలోపేతం చేయడానికి చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులో ఉన్న మార్గాలపై చర్చించారు.

### నాలుగు ఒప్పందాలపై సంతకాలు

నాలుగు ముఖ్యమైన ఒప్పందాలపై భా రత్, నమీబియా సంతకాలు చేశాయి. ఆరోగ్యం, ఔషధ రంగాల్లో సహకారంతోపాటు నమీబియాలో ఆంట్రప్రెన్యూ ర్‌షిప్ డెవలప్‌మెంట్ సెంటర్, సీడీఆర్ఐ ఫ్రేమ్‌వర్క్, గ్లోబల్ బయోఫ్యూయెల్స్ అలయెన్స్ ఫ్రేమ్‌వర్క్ ఏర్పాటు కోసం రెండు దేశాల మధ్య ఈ ఒప్పందాలు కుదిరాయి.

### మోదీకి నమీబియా అత్యున్నత పురస్కారం

ప్రధాని మోదీని నమీబియా ప్రభుత్వం తమ అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ద మోస్ట్ ఏన్షియెంట్ వెల్విషియా మిరాబిలిస్'తో సత్కరించింది. నమీబియా అధ్యక్షురాలు నెటుంబో ఆయనకు ఈ అవార్డు ప్రదానం చేశారు. భారత్, నమీబియా మధ్య చెదిరిపోని స్నేహానికి ఈ అవార్డు ఒక ప్రతీకగా నిలుస్తోందని మోదీ పేర్కొన్నారు. ఇరుదేశాల ప్రజలకు దీన్ని అంకితం చేస్తున్నానని తెలిపారు. నమీబియా అత్యున్నత పౌర పురస్కారం స్వీకరించిన తొలి భారతీయ నాయకుడిగా మోదీ రికార్డుకెక్కారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు పోరాటం ఆగదు

## ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్




కుత్బుల్లాపూర్ జులై 9(వాయిస్ టుడే): మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నేడు దేశవ్యాప్త కార్మికుల సమ్మె పిలుపులో భాగంగా జీడిమెట్ల ఇండస్ట్రియల్ కారిడార్ లో ఏఐటీయూసీ, సి ఐ టి యు, టి యు సి ఐ ల ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎండి యూసుఫ్ పాల్గొని నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలు కార్మికులకు,కర్షకులకు, నిరుద్యోగులకు వ్యతిరేకమని కార్మిక సంఘాలను లేకుండా చేయడానికి 44 కార్మిక చట్టాలను రద్దు చేసిన మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ప్రవేశపెట్టి కార్మికులను యాజమాన్యాలకు బానిసలుగా చేయాలని భావిస్తుందని నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా, ఖాళీగా ఉన్న 15 లక్షల ఉద్యోగాలను నోటిఫై చేయకుండా, రైల్వే ఉక్కు రంగాలలో రిటైర్డ్ ఉద్యోగులను ఔట్సోర్సింగ్ పద్ధతిలో అతి తక్కువ వేతనాలకు నియమించుకోవడానికి అనుమతినిచ్చి కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తుందని విమర్శించారు. పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి నూతన పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టిందని దీని వ్యతిరేకిస్తూ దేశంలో ఉద్యోగ కార్మికులు నిర్వహించిన పోరాటాలను చల్లపరచడానికి ఏకీకృత పెన్షన్ విధానాన్ని తెచ్చిందని ఇది నూతన పెన్షన్ విధానం కంటే చెడ్డదని అన్నారు. జాతీయ కనీస వేతనం రోజుకు రూపాయలు 178గా నిర్ణయించి నెలకు 4,628 రూపాయలతో సగటు ప్రజలు జీవించవచ్చని చెప్పినటువంటి దుర్మార్గపు ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని వెంటనే నెలకు 26 వేల జీతం గా నిర్ణయించి పిఎఫ్ పెన్షన్ రూపాయలు తొమ్మిది వేలుగా ఏ పెన్షన్ పథకాలలో రాణి వారికి కనీస పెన్షన్ రూపాయలు 6000గా నిర్ణయించాలని నూతన పెన్షన్ ఏకీకృత పెన్షన్లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ను మోడీ ప్రభుత్వం జరపలేదని వెంటనే భారత కార్మికుల సమావేశాన్ని నిర్వహించి కార్మిక సమస్యలను చర్చించి కోట్లను అమలు చేయకుండా 12 గంటల పని దినాన్ని అమల్లోకి రాకుండా చూడాలని అన్నారు. నూతన కోడ్లు అమల్లోకి వస్తే కార్మికులకు 12 గంటల పని దినం అమల్లోకి వస్తుందని, కార్మికులు తమ కోరికలను యాజమాన్యాల ముందు పెట్టే పరిస్థితి ఉండదని, పోరాడి సాధించుకున్న చట్టాలను హక్కులను కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. వీటిని కాపాడుకోవాలంటే పోరాటం తప్ప గత్యంతరం లేని పరిస్థితి ఏర్పడిందని కావున నేడు జాతీయ వ్యాప్తంగా జరిగిన సమ్మెలో కోట్లాదిమంది కార్మికులు పాల్గొని జయప్రదం చేస్తున్నారని ఇది ఆరంభం మాత్రమే అని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే స్వామి, సీఐటీయూ మండల కార్యదర్శి కే లక్ష్మణ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించిన సమ్మెలో భాగంగా జీడిమెట్లలో కూడా అన్ని పరిశ్రమలలో పనిచేస్తున్నటువంటి కార్మికులు స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ సమ్మెను విజయవంతం చేసినందుకు కార్మికులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో కొన్ని పరిశ్రమల యాజమాన్యాలు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా, కార్మిక వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్నాయని అట్టి పరిశ్రమల యాజమాన్యాలు మొండివైఖరిని విడనాడి కార్మికుల కోసం పనిచేయాలని డిమాండ్ చేశారు.సమ్మె సందర్భంగా కార్మికుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ నాయకులు ఈశ్వర్, ఏఐటీయూసీ నాయకులు నరసింహ రెడ్డి, సాయిలు,సదానందం, బక్కరి మల్లేష్,కే శ్రీనివాస్, సుంకిరెడ్డి, మహేందర్, బోనాల కనకయ్య, చంద్రకాంత్, భీమేష్, జార్జ్, సిఐటియు నాయకులు దేవదానం, శ్రీనివాస్, కరుణాకర్, ఆంజనేయులు, అంజయ్య, స్వాతి, లక్ష్మి, సలీం తోపాటు వేలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.



## 'అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి'

**బీసీలకు రాజ్యాధికారంలో వాటా కోసం**
**ఈ నెల 23న 'హలో బీసీ..ఛలో ఢిల్లీ'**

**రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య**

హైదరాబాద్:- జూలై 09బీ( వాయిస్ టూ డే): బీసీలకు వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అందుకు బీసీలకు రాజ్యాధికారంలో వాటా కోసం 'హలో బీసీ..ఛలో ఢిల్లీ' పేరుతో ఈ నెల 23, 24వ తేదీల్లో ఓబీసీ జాతీయ సెమినార్లు నిర్వహించనున్నట్లు రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య తెలిపారు.బీసీ సంక్షేమ సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షులు బోను దుర్గా నరేష్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 'హలో బీసీ..ఛలో ఢిల్లీ' కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో 75 కోట్లకు పైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల డిమాండ్ బీసీలకు 50 శాతం రిజర్వేషన్లను కేంద్రం గౌరవించిందని, ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు.1931లో బ్రిటిష్ ప్రభుత్వం తీసిన లెక్కల తర్వాత ప్రధాని మోడీ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయం తీసుకుందని చెప్పారు.కులగణన తర్వాత బీసీలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా ధమాషా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ల పెంపు వంటి తదితర నిర్ణయాలు మోడీ ప్రభుత్వం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.బీసీలకు రిజర్వేషన్లను జనాభా గ్రూపులుగా వర్గీకరణ చేయడానికి జస్టిస్ రోహిణి అధ్యక్షతన కమిటీ నియమించారని, ఆ రిపోర్టు ప్రకారం గ్రూపులు చేస్తున్నారని, అలాగే ప్రత్యేక సంక్షేమ పథకాల రూపకల్పన, అవసరమైన బడ్జెట్ కేటాయింపులు, కార్యచరణ ప్రణాళిక అమలులో ముందడుగు వంటి వాటికి మార్గం సుస్పష్టం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల స్థానాలను కేటాయించడానికి ఉపయోగపడుతుందన్నారు. ఇది సామాజిక న్యాయ చరిత్రలో ముందడుగు పడినట్లు అవుతుందన్నారు. దీంతో బీసీల లెక్కలు పక్కాగా ఖచ్చితమైన సంఖ్య తెలుపుతారన్నారు. ఈనెల 23, 24న నిర్వహించే 'హలో బీసీ-ఛలో ఢిల్లీ' కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున బీసీ కుల సంఘాలు పాల్గొంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం ఏపీ రాష్ట్ర ఇంచార్జి బోను శారద, యూత్ అధ్యక్షులు విక్రమ్, ఏపీ నాయకులు పి.ప్రభు, ఎస్.సతీష్, సంఘం రాష్ట్ర నాయకులు జి. అంజి, పి.సతీష్, కవిత హైందవి, రాందేవ్, నిఖిల్, భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ బాస్కెట్ ఆన్లైన్ గ్రోసరీ స్టోర్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- చిల్కానగర్ డివిజన్ లోని చిల్కానగర్ కార్పొరేటర్ కార్యాలయం పక్కన రాఘవేంద్ర నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన బిగ్ బాస్కెట్ ఆన్లైన్ గ్రాసరీ స్టోర్ ని ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరియు కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో బిగ్ బాస్కెట్ ఆన్లైన్ గ్రాసరీ స్టోర్ ని ప్రారంభించడం ఎంతో శుభసూచకమని బంజారాహిల్స్ ,జూబ్లీహిల్స్ లాంటి గొప్ప ప్రాంతాలలో ఏర్పాటు చేయాల్సిన బిగ్ బాస్కెట్ స్టోర్ ని చిల్కానగర్ డివిజన్లో ఏర్పాటు చేస్తున్నారంటే ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి విశాలమైన రోడ్లు ఎక్కువ శాతం ఉద్యోగులు నివసించే ప్రాంతంగా చిల్కానగర్ డివిజన్ మారిందని, ప్రాంతం కూడా దిన దిన అభివృద్ధి చెందుతున్న విషయాన్ని తెలుసుకున్న పెద్ద పెద్ద సూపర్ మార్కెట్ ల యాజమాన్యం ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం నిజంగా కూడా చాలా సంతోషదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీ సభ్యులు, బిగ్ బాస్కెట్ యాజమాన్యం కృష్ణ, సంతోష్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

**కొసమెరుపు:-** చిల్కానగర్ కార్పొరేటర్ కార్యాలయం పక్కన రాఘవేంద్ర నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన బిగ్ బాస్కెట్ ఆన్లైన్ గ్రాసరీ స్టోర్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టినట్లు తెలిసింది. ఈ అక్రమ నిర్మాణానికి సంబంధించిన యజమాని, సంబంధిత జిహెచ్ఎంసి అధికారులకు, ఉప్పల్ మీడియా మిత్రులకు 12 మందికి పెద్ద ఎత్తున ముడుపులు అప్పచెప్పినట్లు సంబంధిత యజమాని, కొంతమంది విలేకరుల ముందు వెళ్ళబుచ్చినట్లు తెలిసింది. ఈ అక్రమ నిర్మాణ విషయంలో అక్రమణదారులు, ఇంటి యజమానులు సంబంధిత అధికారులకు, మీడియా మిత్రులకు డబ్బులు అప్పజెప్పి.. ఇన్ లీగల్ ఇంటి నిర్మాణాలు, బహుళ అంతస్తుల నిర్మాణాలు, వ్యాపార సంస్థలు,చేపట్టి ప్రభుత్వ ఆదాయానికి ఎగనామం పెడుతూ, అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే సంబంధిత కార్పొరేటర్ చర్యలు ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు...? ఇకనైనా ఆయా ప్రాంతాలలో అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా, ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టి, ప్రభుత్వ ఆదాయానికి డబ్బులు సమకూర్చేలా ప్రయత్నించాలని సంబంధిత చిల్కానగర్ కార్పొరేటర్ ను, సంబంధిత జిహెచ్ఎంసి అధికారులను ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ను వివరణ కోసం వెళ్లగా ఆయన అందుబాటులో లేరు.



## సంతాప సభలో పాల్గొన్న తల్లి మహానందకుమారి అన్నయ్య వజ్రనాథ్

జూబ్లీహిల్స్ 9 జులై (వాయిస్ టుడే): రహమత్ నగర్ డివిజన్, శ్రీ రామ్ నగర్ చౌరస్తాలో స్వర్గీయ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సంతాప సభను తల్లి మహానందకుమారి, అన్నయ్య వజ్రనాథ్, ఆయన కుమార్తె అనూష పాల్గొని, సంతాప సభలో మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాగంటి గోపీనాథ్ తల్లి మాట్లాడుతూ, నా చిన్న కుమారుడు గోపీనాథ్ లేడని ఎవరు అధైర్పడవద్దని ఆయన స్థానంలో నా పెద్ద కుమారుడు వజ్రనాథ్ మీకు అండగా ఉంటాడని నేను కూడా మీకు అండగా ఉంటానని మాగంటి గోపీనాథ్ ను ఆదరించినట్లు మీరు వజ్రనాథ్ ను కూడా ఆదరించి, బి ఆర్ఎస్ అధిష్టానం జూబ్లీహిల్స్ బై ఎన్నికలలో ఎమ్మెల్యే సీటు ఇచ్చిన ఎడల తప్పకుండా ఓటు వేసి గెలిపించాలని, మాగంటి గోపీనాథ్ చేసినట్లే వజ్రనాథ్ ఎప్పుడు మీతో ఉంటాడని అన్నారు .

మాగంటి వజ్రనాథ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో గోపీనాథ్ చేసిన అభివృద్ధి చాలా ఉన్నాయని.. తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రహ్లాద.. సిద్దు.. శివాజీ.బసవరాజ్.శ్రీను.రవీందర్..గోపి. స్రవంతి అరుణ ఇతరులు పాల్గొన్నారు.



## నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం

**సుందరయ్య పార్క్ నుంచి ఇంద్ర పార్క్ వరకు ర్యాలీలో పాల్గొన్న**

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**

కుత్బుల్లాపూర్ జులై 9(వాయిస్ టుడే): కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఈరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులంతా కలిసి విజయవంతం చేశారు... ఈ కార్యక్రమంలో బిఆర్ టియు కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి మాట్లాడుతూ, సుందరయ్య పార్క్ నుంచి భారీ ఎత్తున అన్ని యూనియన్ నాయకులు కార్మికులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని ఇంద్ర పార్క్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు.. కార్మికులకు ఎలాంటి నష్టం జరిగిన సహించేది లేదని నిత్యం కార్మికులకు కావలసిన అన్ని వసతులు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం కార్మికులను మోసం చేయడానికి కొత్త కోడ్లను తీసుకొస్తుందని వెంటనే కేంద్రం స్పందించి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని లేనిపక్షంలో కార్మికుల మంత్ర కలిసి ఢిల్లీలో జంతర్మంతర్ దగ్గర ధర్నా చేపడతామని తెలిపారు...ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాలు, జీడిమెట్ల కస్టర్ కమిటీ, అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన 132 జీడిమెట్ల డివిజన్ బిజెపి పార్టీ నాయకురాలు

కుత్బుల్లాపూర్ జులై 9(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 132 జీడిమెట్ల డివిజన్ బిజెపి పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి అలివేలు ఆధ్వర్యంలో ఈరోజు లిమాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది..

అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి మరిన్ని చేరికలు ఉండబోతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో నడుస్తున్న ప్రజాపాలన, సంక్షేమా అభివృద్ధి, సుపరిపాలన మన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి కార్యకర్తల నుండి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు పార్టీ బలోపేతం అయిందాన్నారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకే కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగానే కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు జరుగుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అలివేలు, సంగీత, శోభా, సుమిత, పార్వతీ, వరలక్ష్మి, శిరీష, స్వప్న, కళ్యాణి, విజయ, 132 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..



# హక్కుల సాధనకు జర్నలిస్టుల ఐక్య పోరాటాలు

**-వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను కొనసాగించాలి**
**-మీడియా రంగంలో**
**పెట్టుబడిదారుల ప్రవేశం ప్రమాదకరం**
**-జర్నలిస్టులకు వేజ్ బోర్డు అమలు చేయాలి**
**-టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్**




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- హక్కుల సాధన కోసం జర్నలిస్టులు ఐక్య ఉద్యమాలకు సిద్ధమవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలతో పాటు రెండు వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలను తొలగించేందుకు తీసుకుంటున్న చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్మిక చట్టాల రద్దుకు నిరసనగా కార్మిక సంఘాలు చేపట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంఘీభావంగా బుధవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్),హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూజే) సంయుక్త ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద జర్నలిస్టుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం హెచ్ యుజే అధ్యక్షుడు బి.అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని అన్నారు. ఎన్నో ఏండ్లుగా వర్కింగ్ జర్నలిస్ట్ చట్టం అమల్లో ఉందనీ, దానిని రద్దు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మీడియా సంస్థల్లో జర్నలిస్టులకు వేజ్ బోర్డు అమలు చేయాలని కోరారు.

జర్నలిస్టుల పట్ల వివక్ష చూపటం మంచిది కాదని మామిడి సోమయ్య అన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ,మీడియా రంగంలో కార్పొరేట్ సంస్థలు ప్రవేశించి తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, జర్నలిస్టుల హక్కులు హరించి వేస్తున్నారని అన్నారు. జర్నలిస్టులకు కనీస వేతనాలు కూడా అమలు కావడం లేదని, యాజమాన్యాలు వెట్టిచాకిరికి గురిచేస్తున్నాయని అన్నారు. ప్రజా సమస్యలపై అధ్యయనం, హక్కుల సాధన దిశగా జర్నలిస్టులు ముందుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు. హెచ్ యుజే అధ్యక్షులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టు చట్టం రద్దు ఆలోచనను విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఉపాధ్యక్షులు పి. ఆనందం, బి రాజశేఖర్, కార్యదర్శులు ఇ.చంద్ర శేఖర్, సలీమా, గండ్ర నవీన్, హెచ్ యుజే కార్యదర్శి జగదీశ్వర్, నాయకులు నాగవాణి, మధుకర్, విజయ, మాధవ రెడ్డి, కాలేబ్, వీరేశ్,వెంకట స్వామీ, సీనియర్ జర్నలిస్టులు రత్నాకర్ సురేష్,భాస్కర్, శశికళ, అజయ్ తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టు సంఘాలకు కార్మిక సంఘాల ధన్యవాదాలు కార్మికుల సార్వత్రిక సమ్మెకు సంఘీభావం తెలిపిన టిడబ్ల్యూజేఎఫ్,హెచ్ యుజే జర్నలిస్టు సంఘాలకు పలు కార్మిక సంఘాలు ధన్యవాదాలు తెలిపాయి.సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నర్సింహ్మా, ఎంఎస్ నాయకులు రెబ్బ రామారావు లతో పాటు పలు కార్మిక సంఘాల నాయకులు జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. కార్మిక చట్టాలతో పాటు వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాలను సైతం కేంద్రం రద్దు చేస్తోందనీ, దీనిని సంఘటితంగా ఎదుర్కోవాలని కార్మిక నేతలు అన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 10 జూలై 2025



## బోనాలకు పండుగను ఘనంగా జరుపుకునేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం సంతోషకరం

- ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందమల్ల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ నియోజకవర్గంలో 187ఆలయాలకు రూ.55.37 లక్షల నిధులు**

**ఆలయ కమిటీలకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్సీ అద్దంకి, ఇన్‌ఛార్జీ పరమేశ్వర్‌రెడ్డి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- బోనాలకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులను మంజూరు చేసిందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లోనే రూ.20 కోట్ల నిధులను కేటాయించిందన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో బోనాలను జరుపుకునేందుకు ఆలయాల వద్ద కావాల్సిన ఏర్పాట్లకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే నిధులను మంజూరు చేస్తుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని 187ఆలయాలకు రూ.55,37,500 చెక్కులను బుధవారం ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఎంజిఆర్ఐ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆయా ఆలయాల నిర్వాహకులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,స్వర్ణరాజ్ శివమణి, ఈవో వెంకన్న,ఆలయాల కమిటీ ప్రతినిధులు, దేవాదాయ ధర్మాదాయశాఖాధికారులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధిని మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి

కుత్బుల్లాపూర్ జులై 9(వాయిస్ టుడే): ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు ఎవరికైనా ఊహించుకోకుండా వస్తాయి అటువంటి సమయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు వెన్నంటే ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి రంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు సదానందం, జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ పోచి మహేష్, మాజీ సర్పంచ్ మిద్దీల యాదిరెడ్డి, విజయ్ గౌడ్, అరుణ్ రెడ్డి పాల్గొన్నారు.



భారతి నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఒక కోటి 26 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, ప్రహరీ గోడ, వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. భారతి నగర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. హాజరైన స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, సీనియర్ నాయకులు పరమేష్, ఐలేష్, పృథ్వీరాజ్, ఆయా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.?

## వాజిద్ హుసేనకు సన్మానం



అంబర్ పేట్‌బీ జూలై 09 ( వాయిస్ టూ డే): దళిత సిల్ట్ వాహనాల అసోసియేషన్ చైర్మెన్‌గా నియమితులైనా నాంపల్లి ఎమ్మెల్యే వాజిద్ హుసేన్ ను దళిత సిల్ట్ వాహనాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జి రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్టు సాయికుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాషా, పాక శ్రీనివాస్,యాదయ్య లు కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు.

# కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలి



కూకట్ పల్లి, జులై 9(వాయిస్ టుడే): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సీఐటీయు, మరియు టిపిసిసి లేబర్ సెల్ ఐఎన్టీయుసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర కూటమ ప్రభుత్వ%శీ% కార్మికులకు నష్టం తెచ్చే 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక వ్యతిరేక విధానాలును రద్దు చేయాలని,కనీస వేతనం రూ.26 ఇవ్వాలని బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా రోడ్డు నుండి ఇండస్ట్రియల్ ఏరియాలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతు కేంద్రంలో కూటమి ప్రభుత్వం కార్మిక వెతిరేక విధానాలను అవలంబిస్తూ భారత దేశ కార్మికులను తిరిగి బానిసలుగా మార్చేలా కుట్రలు చేస్తుంది కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కనీస వేతనాల చట్టం పట్టించికోకపోవడ%శీ%, బోనస్ యాక్ట్ రద్దు చేయడం, గ్రాట్యుటీ చట్టాన్ని యాజమాన్యాలకు అనుకూలంగా మార్చడం, కార్మికులకు కనీస సౌకర్యాలను కల్పించకపోవడం కార్మిక సంఘాలని నిర్వీర్యం చేయడం వంటివి కేంద్ర ప్రభుత్వం కుట్రలు పండుతుంది అని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు అన్ని ఒక్కకిటిగా ప్రైవేటికరణ చేయడానికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం పూనుకున్నదని సంఘటిత మరియు అసంఘటిత రంగాలలో పని చేసే కార్మికులకు కనీస పెన్షన్ అందరికి ఉండాలని ప్రస్తుత జీవన శైలికి అనుగున%శీ%గా కనీస వేతనాలు ఉండాలి కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మర్చి దేశ జీడీపీ వృద్ధిలో తమ వంతుగా కీలక పాత్ర పోషిస్తున్నారు కనుక భారత దేశ కార్మిక శక్తిని మరియు కార్మిక కుటుంబాలను కాపాడుకోవాలి అని భారత దేశంలో మరో చికాగో లాగా కాకుండ ఉండాలంటే కేంద్ర ప్రభుత్వం కార్మిక వెతిరేక విధానాలను నిర్ణయాలను వెంటనే ఉపసంహరించు కోవాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు, టి.పి సి సి లేబర్ సెల్ మరియు ఐఎన్ టీయుసీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాయకులు, ఐలాపురం రాజశేఖర్, కాందాడి సుదర్శన్ రెడ్డి, సప్పిడి భాస్కర్, కర్కల ఉపేందర్ రెడ్డి, కాస నర్సింహా యాదవ్, కావలి గోపాల్, మండల సంపత్ కుమార్, సాయిపేట మల్లేష్, గోకర్ల లక్ష్మి నారాయణ, మోహన్ రావు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, ఆశ వర్కర్లు, కాంట్రాక్ట్ వర్కర్లు, అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.



## గుమ్మడిదల రైతులకు మెరుగైన నష్టపరిహారం అందిస్తాం

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

గుమ్మడిదల : గుమ్మడిదల పరిధిలోని సర్వే నంబర్ 109లో పరిశ్రమల ఏర్పాటు కోసం చేపడుతున్న ప్రభుత్వం చేపడుతున్న భూసేకరణ అంశంలో నష్టపోతున్న ప్రతి రైతుకి మెరుగైన నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు.బుధవారం సాయంత్రం భూములు కోల్పోతున్న గుమ్మడిదల రైతులు పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని కలిసి తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. టీజీఐఐసి ఆధ్వర్యంలో చేపట్టబోయే పరిశ్రమల పార్కు కోసం చేపడుతున్న భూ సేకరణ అంశంలో న్యాయమైన నష్టపరిహారం అందించేలా ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు. భూసేకరణ అంశంపై రైతులు వెలిబుచ్చిన సందేహాలపై.. జిల్లా అదనపు కలెక్టర్ మాధురితో ఎమ్మెల్యే జిఎంఆర్ ఫోన్ లో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం అందించకుండా నష్టపరిహారం అంశంలో తుది నిర్ణయం తీసుకోవద్దని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఈ అంశాన్ని తీసుకుని వెళ్లి.. రైతులకు మెరుగైన నష్టపరిహారం అందించేందుకు కృషి చేయనున్నట్లు ఆమెకు తెలిపారు. అప్పటివరకు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, బలవంతంగా సంతకాలు తీసుకోవద్దని సూచించారు. రైతులు సైతం భయాందోళనలకు.. అపోహలకు గురికావద్దని కోరారు. రైతులకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, వెంకటేష్, దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, అంజి యాదవ్, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలతో సమావేశం ఏర్పాటు

### కార్పొరేటర్ సీ ఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్ 9 జులై (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం బుధవారం ప్రత్యేక పట్టణ మహిళా సముఖ్య కార్యక్రమం ను.. రహమత్ నగర్ కార్పొరేటర్ కార్యలయంలో నిర్వహించడం జరిగింది...ఈ సందర్భంగా కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని మహిళలు స్వతహాగా ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి స్వయం సహాయక సంఘాల ద్వారా మరియు స్త్రీ నిధి ద్వారా మహిళలు ఆర్థికంగా నిల తొక్కుకునేందుకు బ్యాంకుల ద్వారా సున్నా వడ్డీ రుణాలను అందించే పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిందని ఈ కార్యక్రమాల్లో భాగంగా స్వయం సహాయక సంఘాలకు రావాల్సిన వడ్డీ లేని రుణాలను 2023 - 2024 మరియు 2024- 2025 సంవత్సరానికి గాను ప్రభుత్వము ఈ వారంలో జమ చేయడానికి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.సర్కిల్ పరిధిలో మంజూరైనటువంటి వడ్డీ లేని రుణాల చెక్కులను త్వరలోనే నియోజకవర్గం వారీగా పంపిణీ కార్యక్రమం చేపడతామని అన్నారు. ప్రతిఒక్క మహిళా స్వయం సహాయక సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణాల సదుపాయం పొంది అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ACUCD జాయింట్ కమిషనర్ దేవేందర్ గారు ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట్ కిషన్ రావ్ , CO వెంకటయ్య , మహిళలు మరియు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు బోనాల చెక్కుల పంపిణీ

ముషీరాబాద్, జూలై 9: బోనాల ఉత్సవాల సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గంలోని అమ్మవారి దేవాలయాలకు ప్రతియేటా దేవాదాయ శాఖ అందజేసే ఉత్సవాల నిర్వహణ చెక్కులను గురువారం ఉదయం భోలక్పూర్ డివిజన్ దేవునితోటలోని భవాని శంకర ఆలయ ప్రాంగణంలో పంపిణీ చేయనున్నట్లు దేవాదాయశాఖ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మఖ్యఅతిథులుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఆరు డివిజన్ల కార్పొరేటర్లు, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు హాజరవుతారని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ఆలయ కమిటీ నిర్వాహకులు చెక్కులను తీసుకోవాలని కోరారు.

## రసాయన శాస్త్రంలో చింతా శ్రీనివాసరెడ్డికి పీహెచ్డీ



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి చింతా శ్రీనివాసరెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. RP-HPLC ద్వారా ఫార్మాస్యూటిక్ డోసేజ్ ఫారమ్ ల అభివృద్ధి, ధ్రువీకరణను సూచించే విశ్లేషణాత్మక పద్ధతి స్థిరత్వంబీ QbD టెక్నిక్ ద్వారా దృఢత్వం యొక్క అధ్యయనంచేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం పూర్వ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నరేష్ కుమార్ కటారి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ శ్రీనివాసరెడ్డి అధ్యయనం తక్కువ డోస్ ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ల కోసం ఖచ్చితమైన, బలమైన, స్థిరత్వాన్ని సూచించే పద్ధతులను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టింది. అంతర్జాతీయ ఐసీహెచ్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఫార్మాస్యూటికల్ విశ్లేషణలో ఖచ్చితత్వం, నాణ్యత హామీని పెంపొందించడానికి డాక్టర్ రెడ్డి అధ్యయనం గణనీయంగా దోహదపడుతుంది. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఆయేషా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

### నీలం మధు ముదిరాజ్


**పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని పలువురికి CMRF చెక్కులు అందజేత**

**ఏడాది కాలంలో వెయ్యి కోట్లకు పైగా నిధులు CMRF కొరకు వెచ్చించిన ఘనత రేవంత్ అన్న ఆధ్వర్యంలోనీ కాంగ్రెస్ సర్కార్ ది - నీలం..**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పేదలకు సీఎం సహాయనిధి ఆపత్కాలంలో అండగా నిలిచి ఆదుకుంటుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం చిట్కుల్ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన నలుగురు లబ్ధిదారులు గుమ్మడిదల మున్సిపాలిటీ, మండలం - కానుకుంట - ఎల్లబోయిన రాములు (?1,04,000/-), అన్నారం - చింతగడ్డి సువర్ణ (55,000/-), మంబాపూర్ - కంజర్ల శ్రీనివాస్ (60,000/-) పటాన్ చెరు మండలం రుద్రారం - పి. శమంతా 1,09,000/- మొత్తం ?3,28,000/- విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ (CMRF) చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని, అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు CMRF ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తు వెయ్యి కోట్లకు పైగా నిధులను CMRF కొరకు వెచ్చించదని తెలిపారు,ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీ రఘునందన్ రావును కలిసిన ఈర్ల రాజు ముదిరాజ్

### పటాన్ చెరు సమస్యలపై చర్చ



అమీన్పూర్: మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ని అమీన్పూర్ బీజేపీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కోలుకొని ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. అదే సమయంలో పటాన్ చెరు నియోజకవర్గంలోని కీలక సమస్యలు, అభివృద్ధి లోపాలు తదితర అంశాలపై రఘునందన్ రావు తో ఈర్ల రాజు ముదిరాజ్ విస్తృతంగా చర్చించారు. స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు పార్లమెంట్ స్థాయిలో కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# హక్కుల సాధన కోసం జర్నలిస్టులు ఐక్య పోరాటాలకు సిద్ధమవ్వాలి

**వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను కొనసాగించాలి....**

**మీడియా రంగంలో పెట్టుబడిదారుల ఎంట్రీతో తీవ్ర నష్టం...**

**జర్నలిస్టులకు వేజ్ బోర్డు అమలు చేయాలి....**

**టి డబ్ల్యు జె ఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి బసవ పున్నయ్య...**




సికింద్రాబాద్, జులై 09 (వాయిస్ టుడే ప్రతినిది): హక్కుల సాధన కోసం జర్నలిస్టులు ఐక్య ఉద్యమాలకు సిద్ధమవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవ పున్నయ్య లు పిలుపునిచ్చారు. 44 కార్మిక చట్టాలతో పాటు రెండు వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల రద్దుకి నిరసనగా కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహించిన సమ్మె కు సంఘీభావం గా బుధవారం హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యుజె) ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం హెచ్ యు జె అధ్యక్షులు బి.అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిధి మామిడి సోమయ్య మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని అన్నారు. ఎన్నో ఏండ్లుగా వర్కింగ్ జర్నలిస్టు చట్టం అమలులో ఉందనీ, దాన్ని రద్దు చేయాలనే ఆలోచన విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు వేజ్ బోర్డు అమలు చేయాలని కోరారు. జర్నలిస్టుల పట్ల వివక్ష చూపటం మంచిది కాదని మామిడి సోమయ్య అన్నారు. మీడియాలో కార్పొరేట్లు ఎంటర్ అయిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, జర్నలిస్టుల హక్కులు హరించి వేస్తున్నారని బసవ పున్నయ్య అన్నారు. జర్నలిస్టులకు కనీస వేతనాలు కూడా అమలు కావటం లేదన్నారు. ప్రజాసమస్యలపై అధ్యయనం, హక్కుల సాధన దిశగా జర్నలిస్టులు ముందుకుపోవాలని ఆయన పిలుపునిచ్చారు. హెచ్ యు జె అధ్యక్షులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టు చట్టం రద్దు ఆలోచనను విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జర్నలిస్టు రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో టి డబ్ల్యు జె ఎఫ్ ఉపాధ్యక్షులు పి ఆనందం, బి రాజశేఖర్, కార్యదర్శులు ఇ.చంద్ర శేఖర్, సలీమా, గండ్ర నవీన్, హెచ్ యు జె కార్యదర్శి జగదీశ్వర్, నాయకులు నాగవాణి, మధుకర్, విజయ, మాధవ రెడ్డి, కాలేబ్, వీరేశ్,వెంకట స్వామీ, సీనియర్ జర్నలిస్టులు రత్నాకర్ సురేష్,భాస్కర్, శశికళ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

**హెచ్ యు జె, ఫెడరేషన్ కు సి ఐ టి యు ధన్యవాదాలు**

కార్మికుల సార్వత్రిక సమ్మెకు సంఘీభావం తెలిపిన హెచ్ యు జే, టి డబ్ల్యు జే ఎఫ్ సంఘాలకు సి ఐ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కార్మిక సంఘాల తరుపున ధన్యవాదాలు తెలిపారు. కార్మిక చట్టాలతో పాటు వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాలను సైతం కేంద్రం రద్దు చేస్తోంద నీ, దీన్ని సంఘటితంగా ఎదుర్కోవాలని ఆయన అన్నారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పి. రామదాసు గౌడ్ నియామకం



కూకట్ పల్లి, జులై 9(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ చెందిన పి. రామదాసు గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా జిల్లా పరిధిలోని అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోవడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. నియోజకవర్గం, జిల్లా పరిధిలో నావంతు కృషి చేస్తానని పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్న నాకు టీపీసీసీ గుర్తించి ఈ పదవి ఇవ్వడం సంతోసంగా ఉందన్నారు. పార్టీ కార్యకర్తలను ఏకంచేసి బలోపేతానికి ఎల్ల వేళలా కృషి చేస్తానన్నారు. నాకు ఈ పదవి రావటానికి కృషిచేసిన పిసీసీ అధ్యక్షులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియాజేశారు.



## ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి సారించారు

కూకట్ పల్లి, జులై 9(వాయిస్ టుడే): నగర పరిధిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై బుధవారం గాంధీభవన్ లో ఈ మేరకు ఆయన జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 15 లోపు పార్టీ సంస్థాగత నిర్మాణంపై ఏర్పాట్లు పూర్తి చేయాలని అధిష్టానం ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేసిన మంత్రులు. ఈ సమావేశంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధారసింగ్, శ్రీనివాస్ గుప్తా, యాదయ్య తదితరు నాయకులు పాల్గొన్నారు.




## పాపిరెడ్డి నగర్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

### పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్

కూకట్‌పల్లి, జులై 9(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ఇందిరా మహిళ శక్తి వేడుకలలో భాగంగా పాపిరెడ్డి నగర్ లోని శ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలో జీహెచ్ఎంసీ పీఓ రాజశేఖర్ ఆధ్వర్యంలో సీఓ సుజాత ఎంతమాలజీ ఏఈఓ తేజస్విని సమక్షంలో ఏర్పాటు చేసిన మహిళా సమాఖ్య పాపిరెడ్డి నగర్ పరిధిలోని స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు డీఎఫ్ఎల్ టీవీ పద్మ, ఉట్ల శోభా రాణి మరియు సభ్యులతో జరిపిన సమావేశంలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులు చేయాలని దృక్పథంతో వడ్డీ లేని రుణాన్ని ఒక మహిళకు ఒక లక్ష నుండి రెండు లక్షల వరకు మరియు ప్రతి ఒక సంఘానికి ఒక లక్ష నుండి రూ.20 లక్షల వరకు ఇచ్చి మీద వివిధ వ్యాపార వృ త్తుల్లో కొనసాగి స్వయం ఉపాధిని పొందేలా ఈ ఇందిరా మహిళా శక్తి పథకం ఉపయోగపడుతుందని శ్రీధర్ రెడ్డి అన్నారు.ఇదే విషయమై పీ రాజశేఖర్ పూర్తిగా వివరించారని, ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఈ వర్షాకాలంలో దోమల నివారణకు సంబంధించి ఏంటమాలాజీ సూపర్వైజర్ నరేష్ చాలా చక్కగా సభ్యులకు వివరించారని, మన ఇంటి ఆవరణలో కాని ఇంట్లో కాని అపరిశుభ్రమైన నీటి నిల్వలను ఉంచకూడదని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డిని మరియు అధికారులను మహిళలు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంటమాలజీ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ నరేష్ యాకయ్య,(ఆర్పీలు) రాణి, స్వాతి, స్వర్ణలత తదితరులు పెద్ద సంఖ్యలో మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, రోడ్లపై అక్రమ దుకాణాలు పెట్టడం నిషేధం

### డిప్యూటీ మేయర్ శ్రీలత శోభా రెడ్డి



సికింద్రాబాద్, జులై 09 (వాయిస్ టుడే ప్రతినిధి): బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, రోడ్లపై అక్రమ దుకాణాలు పెట్టడం నిషేధమని నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తెలిపారు. బుధవారం తార్నాక చౌరస్తాలో రోడ్ల ఆక్రమణలపై చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ గారు మాట్లాడుతూ... తార్నాక చౌరస్తా వద్ద మెయిన్ రోడ్‌పై రోడ్లను ఆక్రమిస్తూ నిర్వహిస్తున్న వీధి దుకాణాలు, స్థానిక పౌరులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నాయనీ రోడ్డుపై ఈ దుకాణాలు పెట్టడంతో పాదచారులు నడవడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారని. కొంతమంది వ్యాపారులు చెత్తను రోడ్డుపై వేస్తూ పరిసరాల శుభ్రతను దెబ్బతీస్తున్నారన్నారు. పరిస్థితిని గమనించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి తార్నాక చౌరస్తా చేరుకుని ఆక్రమణలపై తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలో తార్నాక ప్రధాన రహదారిపై అనుమతుల్లేకుండా ఏర్పాటు చేసిన అక్రమ దుకాణాలను గుర్తించి వెంటనే తొలగించారు. పౌరుల సౌకర్యం, నగర శుభ్రత కోసం ఇటువంటి ఆక్రమణల పై కఠిన చర్యలు కొనసాగిస్తామన్నారు. జిహెచ్ఎంసి అధికారులకు ఈ అంశంలో ఎప్పటికప్పుడు స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక జిహెచ్ఎంసి సర్కిల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## లాడ్జిల నిర్వహణపై నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### చిక్కడపల్లి ఏసిపి రమేష్....

సికింద్రాబాద్, జులై 09 (వాయిస్ టుడే ప్రతినిధి) లాడ్జిల నిర్వహణపై నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని చిక్కడపల్లి ఏసిపి రమేష్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం చిక్కడపల్లి ఏసిపి రమేష్, చిక్కడపల్లి డి ఐ శంకర్, చిక్కడపల్లి ఎస్హెచ్ఓ, రాజు నాయక్ ముషీరాబాద్ డి ఐ నదీమ్ హుస్సేన్ లతో కలిసి లాడ్జ యజమానులు, మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లాడ్జీల యజమానులు, మేనేజర్ల కు పలు సూచనలు చేశారు. ప్రజా భద్రతా చట్టం ప్రకారం లాడ్జలను ఎలా నిర్వహించాలో వారి కి సూచించారు. రిజిస్టర్, రికార్డుల నిర్వహణ. వచ్చిన వినియోగదారుల యొక్క గుర్తింపు ధృవీకరణ, స్క్రీనింగ్ నిర్వహణ, భద్రత ల పై అనేక సూచనలు చేశారు. 24 గంటల సీసీటీవీల నిఘా, అగ్నిమాపక భద్రతా జాగ్రత్తల పై పాటించవలసిన సూచనలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. లాడ్జల కు వస్తున్న అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలు, మాదకద్రవ్యాలు, గేమింగ్ వంటి సామాజిక దురాచారాలకు పాల్పడిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## రిజర్వేషన్‌లు ప్రకటించకపోతే బిసి మంత్రులు, ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలి

### రిజర్వేషన్లపై అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

సికింద్రాబాద్,జులై 09 (వాయిస్ టుడే ప్రతినిధి): 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు ఇచ్చి రెండు వారాలు గడిచినా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వలేదని, జీవో ల పేరుతో కాలయాపన చేస్తూ స్థానిక సంస్థల రిజర్వేషన్లు నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తుందని, దీనిని సహించబోయేది లేదని బిసి కుల సంఘాల జేఏసీ హెచ్చరించింది. బుధవారం చిక్కడపల్లిలోని సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ ఆయిలి వెంకన్న గౌడ్, సమైక్య రాష్ట్ర అధ్యక్షులు సుగురి దుర్గయ్య గౌడ్ మాట్లాడారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని వెంటనే బీసీ మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సమావేశంలో బీసీ సంఘాలు అఖిలపక్షాలను ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధానమంత్రి తో చర్చించాలన్నారు. పంచాయతీ ఎన్నికల్లోపు బీసీ రిజర్వేషన్లు ఇచ్చి తీరుతామని గడువు కోరిన రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కార్యాచరణ చేపట్టిందో తెలుపాలున్నారు. ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బిసి రిజర్వేషన్లపై పోరాటం చేయాలన్నారు. రిజర్వేషన్ ప్రకటించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సమన్వయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏలికట్ట విజయకుమార్ గౌడ్, బీసీ జన సైన్యం అధ్యక్షులు సింగం నాగేశ్వర్ గౌడ్, రచయిత వేదిక అధ్యక్షులు బైరు శేఖర్, ఎంబీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు బడే సాబ్, అంబాల నారాయణ గౌడ్, బాల్కొండ వెంకటేష్ గౌడ్, పోతగాని ఐలాన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కల్తీ కల్లు తాగడం వల్ల అస్వస్థతతో చికిత్స పొందుతున్న సత్యనారాయణ

### పరామర్శించిన జనసేన నాయకులు ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి, జులై 9(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని రాందేవ్ రావు హాస్పిటల్ లో జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కల్తీ కల్లు తాగి తీవ్ర అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న సత్యనారాయణను పరామర్శించి హాస్పిటల్ సీఈఓ యోబును కలిసి పరిస్థితులను తెలుసుకున్నారు. 12 మంది కల్తీ కల్లు తాగి తీవ్ర అస్వస్థతతో తమ హాస్పిటల్ కు వచ్చారని, వారిలో 11 మందిని నిమ్స్ హాస్పిటల్ కు తరలించామని ఒకరికి వైద్యం చేస్తున్నామని, ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు యోబు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ కూకట్‌పల్లి, శేర్లింగంపల్లి నియోజకవర్గంలో కల్తీకల్లు, గంజాయి ప్రభావం పేద ప్రజలపై, యువతపై అధికంగా ఉందని అబ్కారీ వ్యవస్థ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అక్రమంగా కల్తీ కల్లు, మత్తు పదార్థాలను విక్రయిస్తున్న వారికి ఎటువంటి రాజకీయ అండ ఉన్నా వారి పై కఠిన చర్య తీసుకోవాలని తల్లిదండ్రులు కూడా వారి పిల్లలపై నిఘా ఉంచుకోవాలని కోరారు. కల్తీ కల్లు అమ్మిన వారిని పోలీసు అధికారులు వెంటనే అరెస్టు చేయాలని అట్టి కల్లు దుకాణాలను వెంటనే సీజ్ చేయాలని ఎటువంటి రాజకీయ వత్తిడిలతో దోషులను వదిలేస్తే జనసేన పార్టీ ఉపేక్షించదని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.టి.సి.క్రాస్ రోడ్‌లో బహుజన వామపక్ష కార్మిక సంఘాల ప్రదరన, ధర్నా



పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిలనువిడుదల చేసేలా కృషి చేయాలని ఎమ్మెల్సీ కవితకి జార్జిరెడ్డి పిడిఎఫ్ విద్యార్థి నాయకుల వినతిపత్రం.

## నిర్లక్ష్య డ్రైవింగ్‌తో ప్రాణాలు పోగొట్టుకుంటున్న యువత

**లైక్స్, వ్యూస్ కోసం యువత బైకుల మీద స్టంట్స్....**

**రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత....**

**బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్....**

**రోడ్డు భద్రతపై మహబూబ్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం...**



సికింద్రాబాద్, జులై 9 (వాయిస్ టుడే ప్రతినిది): లైక్స్, వ్యూస్ కోసం యువత బైకుల మీద స్టంట్స్ చేస్తూ, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ యువత వారి అమూల్య మైన ప్రాణాలు కోల్పోతున్నారనీ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి అని సూచించారు. హైదరాబాద్ కమీషనర్ సి.వి. ఆనంద్, ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ డేవిస్, డి.సి.పి. ట్రాఫిక్-1 రాహుల్ హెగ్డే వార్ల ఆదేశాల మేరకు బుధవారం బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ సికింద్రాబాద్ లోని మహబూబ్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి నార్త్ జోన్ ఏ.సి.పి. జి. శంకర్ రాజు, ముఖ్య అతిధి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వాహనాలు ఎప్పుడు నిర్లక్ష్యంగా నడపరాదనీ, దాని వల్ల వారి అమూల్యమైన ప్రాణాలు పోగొట్టుకోవడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా హాని కలిగించిన వారమవుతామని, అందువల్ల వారి కుటుంబాలలో విషాదఛాయలు నెలకొంటున్నాయన్నారు.బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదనీ, ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. ప్రమాదాలు ఉచితం కానీ అవయవాలు ఉచితం కాదన్నారు. రోడ్ దాటునప్పుడు తప్పనిసరిగా జీబ్రా లైన్ వద్ద మాత్రమే దాటాలనీ, సిగ్నల్ జంప్, ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదనీ సూచించారు. రోడ్డు భద్రత నియమాలను అందరూ తప్పకుండా పాటించాలన్నారు. విద్యార్థులు సమాజంలో జరిగే నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో సుమారు 150 మంది విద్యార్థులు, ప్రిన్సిపాల్ రామకృష్ణ, మహంకాళి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రఘునాథ్, బేగంపేట టిటిఐ సిబ్బంది అయాన్ %ు% కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు బాసటగా నిలుస్తాం

**డిమాండ్ల సాధనకు ప్రభుత్వం పై వత్తిడి తెస్తాం**

**తీగుళ్ల పద్మారావు గౌడ్**

సికింద్రాబాద్, జులై 09 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రం లోని వికలాంగుల హక్కుల సాధనకు ప్రభుత్వం పై వత్తిడి తెస్తామని, పించన్ల పెంపుతో పాటు ఇతర డిమాండ్ల పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి నేతలు అందే రాంబాబు, కొల్లి నాగేశ్వర్ రావు, భువనేశ్వర్ ల ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం బుధవారం సికింద్రాబాద్ లో పద్మారావు గౌడ్ ను ఆయన నివాసంలో కలిసి ఓ వినతి పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో లో వికలాంగులకు సంబంధించి పొందు పరచిన హామీలను అమలు జరిపేలా వత్తిడి తేవాలని వారు విజ్ఞప్తి చేశారు. సందర్భంగా పద్మారావు బాబు మాట్లాడుతూ వికలాంగుల డిమాండ్లు సహేతుకమేనని, వారి ప్రయోజనాలకు మద్దతుగా నిలుస్తామని పేర్కొన్నారు.

## భువనగిరి డే కేర్ సెంటర్ సీనియర్ సిటిజెన్లకే

**ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హామీ**

**కొలనుపాక లో వయోజన భవన నిర్మాణానికి సహకారం**

**వృద్ధుల సంక్షేమంపై పాత్యాంశం**



యాదగిరిగుట్ట ,జూలై 9: ఆలేరు నియోజకవర్గంలో వయోజనుల సంక్షేమం అభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తానని ,అండగా ఉంటానని స్థానిక ఆలేరు శాసనసభ్యులు ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. బుధవారం జిల్లా కేంద్రమైన భువనగిరిలో టాస్కా రాష్ట్ర అధ్యక్షుడు పి నరసింహారావు అధ్యక్షతన 14వ ప్రపంచ వయోధికుల వేధింపులపై నివారణ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐలయ్య ప్రసంగించారు.టాస్కా విజ్ఞప్తి కి స్పందిస్తూ జిల్లాకు మంజూరైన డే కేర్ సెంటర్ ను సీనియర్ సిటిజెన్ల జిల్లా శాఖకు అప్పగించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను కోరుతామన్నారు. గత ప్రభుత్వం విడుదల చేసిన జీవో 40 రద్దుకు సంబంధించి వచ్చే శాసనసభ సమావేశంలో చర్చిస్తామన్నారు. కొలనుపాక గ్రామంలో వయోవృద్ధుల భవన నిర్మాణానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. వయో వృద్ధుల సంక్షేమాన్ని పాత్యాంశంగా చేయడం ద్వారా విద్యార్థులకు అవగాహన కలుగుతుందని అందుకు కృషి చేస్తానని బీర్ల ఐలయ్య అన్నారు. ఈ సదస్సులో ఆర్డీవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ పిల్లలు తమ తల్లిదండ్రులను పోషించే విధంగా స్ఫూర్తిని కలిగించాలన్నారు, జిల్లా జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి,టాస్కా జిల్లా అధ్యక్షుడు పూర్ణచంద్రరాజు ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపోలు నరసయ్య, జిల్లా పరిశీలకులు కే మోహన్ రావు ,ఉపాధ్యక్షుడు సాదినేని దశరథ ,జిల్లా జాయింట్ సెక్రెటరీ బండారు బిక్షపతి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కరిపే నర్సింగరావు, కూచిపూడి సత్యనారాయణ రెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు జిల్లా టాస్కా ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట వెంకటేశం, భువనగిరి మండలం నుండి పసల రోమన్ ,ఆరోగ్యయ, మోత్కూరు మండల టాస్కా అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ముడుంబై జయమోహనాచార్యులు పాల్గొన్నారు.

**ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా సమర నినాదాన్ని మోగించిన కార్మికవర్గం....**

**సంఘీభావం తెలియజేసిన తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, తెలంగాణ మహిళా, సినిమా వేదికలు, సర్పంచుల సంఘం.....**




సికింద్రాబాద్,జూలై 09 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశానికి, దేశ ప్రజలకు, కార్మిక వర్గానికి ఉపయోగపడే 44 కార్మిక చట్టాల స్థానంలో, కార్మిక చట్టాల సవరణల పేరిట కార్మికులను కట్టుబానిసలు గా మార్చే ప్రమాదకరమైన కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసి ఆధ్వర్యంలో బుదవారం ఆర్.టి.సి. క్రాస్ రోడ్ లో కార్మిక ప్రదర్శన, ధర్నా జరిగింది. బహుజన వామపక్ష జేఏసి, టి.బి.ఎన్.సి.కె.యు. చర్చల చంద్రన్న ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు. షేక్ షావలి, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై.మల్లేష్, ఏ.ఐ.సి.టి.యు. టి.అనిల్ కుమార్, టి.యు.సి.ఐ. డి.రాజేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలో బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ చట్ట బద్ద ప్రజావ్యతిరేక విధానాల పట్ల తీవ్రంగా మండిపడ్డారు. చిక్కడపల్లి లో గల టియుజేఏసి కేంద్ర కార్యాలయం నుండి ఆర్.టి.సి. క్రాస్ రోడ్ వరకు జరిగిన ప్రదర్శనలో నాలుగు లేబర్ కోడ్స్ ను ఎత్తివేసి, పాత చట్టాలనే అమలుచేయాలని, సుప్రీంకోర్టు ఆదేశించినట్లుగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పనిగంటల పెంపును రద్దుచేసి, 8 గంటల పనివిదానం అమలుచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను పరిరక్షించి, ప్రవేటీకరణ, యాంత్రీకరణ విధానాలను వదులుకోవాలన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికులకు ఉద్యోగ భద్రతలో బాగంగా పెన్షన్, పీ.ఎఫ్, ఇ.ఎస్.ఐ. చట్టాలను అమలు చేయాలన్నారు. గని, బీడి కార్మిక చట్టాల పరిరక్షణ, కనీస వేతనం 26 వేల రూపాయల ఇవ్వాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల క్రమబద్ధీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ కారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, 250 గజాల ఇంటిస్థలం, గుర్తింపు కార్డు లు ఇవాలన్నారు. నిరుద్యోగ, ఉపాది అమలులో బాగంగా ఒక కోటి రూపాయాల ఆర్థిక సహకారం తదితర ప్రజాస్వామికమైన డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని సమర నినాదాలతో కదం తొక్కారు. కార్మిక ప్రదర్శన, ధర్నాకు తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ తుమ్మల ప్రపుర్ రాంరెడ్డి, సర్పంచుల సంఘం మంచాల వెంకటస్వామి, తెలంగాణ మహిళా ఉద్యమకారుల వేదిక బాకారం లావణ్య, సుజి, సుచరిత, ఆడజన సమాఖ్య ధనలక్ష్మి, తెలంగాణ సినిమా వేదిక లారా, సాయిలు, భిక్షపతి, రఘ, కన్నలక్ష్మి, బైరి గోదావరి తదితరులు పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఖాసిం, రాజేష్ కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై ఆలపించిన పోరాట పాటలు ఉర్రూతలూగించి, ఎంతగానో ఆలోచింప జేశాయి.



## మొక్కల సంరక్షణతోనే నిజమైన ప్రయోజనం

సికింద్రాబాద్, జులై 09 (వాయిస్ టుడే ప్రతినిధి): మొక్కలను సంరక్షించడం ద్వారానే నిజమైన ప్రయోజనం కలుగుతుందనీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభా రెడ్డి సూచించారు. బుధవారం సికింద్రాబాద్ జోన్ పరిధిలోని నాగార్జున నగర్ పార్క్‌లో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, మొక్కలు నాటడం ఒక మంచి ప్రారంభం కానీ వాటిని సంరక్షించడం ద్వారా మాత్రమే నిజమైన ప్రయోజనం కలుగుతుందనీ సూచించారు. నగర పరిసరాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలనీ అన్నారు. టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం భవిష్యత్ తరాల పట్ల చూపించే బాధ్యతను సూచిస్తోందన్నారు. చిన్న చిన్న చర్యలే పెద్ద మార్పులకు దారి తీస్తాయనీ, ప్రతి ఇంటి ముందు ఓ మొక్క నాటితే, రేపటి సమాజానికి శ్వాసనిచ్చినట్లేననీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రముఖులు, ప్రతినిధులు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ పట్ల తమ బాధ్యతను తెలియజేశారు. జీహెచ్ఎంసి అధికారులు మొక్కల నాటే కార్యక్రమానికి ఏర్పాట్లు చేసినందుకు కార్యక్రమం విజయవంతమైనందుకుగాను అభినందనలందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున నగర్ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, జీహెచ్ఎంసి అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓయులో ఘనంగా ఏబీవీపీ జెండా ఆవిష్కరణ




సికింద్రాబాద్ జులై 09 (వాయిస్ టుడే ప్రతినిధి): జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉస్మానియా యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా జెండా ఆవిష్కరణ జరిపారు. ఈ కార్యక్రమానికి పూర్వ రాష్ట్ర అధ్యక్షులు డా.ఎం.ప్రసాద్ పాల్గొని జెండా ను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థి నాయకులు కమల్ సురేష్, దృహన్ మాట్లాడుతూ ఎబివిపి 77 వసంతంలోకి అడుగిడుతున్న తరుణంలో విద్యార్థి పరిషద్ త్యాగాలను స్మరించుకున్నారు. 1949 జూలై 9న ఢిల్లీ యూనివర్సిటీలో 4 గురితో ప్రారంభం అయిన సంస్థ ఈరోజు అజేయంగా 60 లక్షల పైచిలుకు మెంబర్షిప్ తో దేశంలో, ప్రపంచంలో కూడా నంబర్ వన్ సోషల్ ఆర్గనైజేషన్గా కాశ్మీర్ నుండి కన్యాకుమారి లధక్ టు కటక్ గల్లి నుండి ఢిల్లీ వరకు ఏ చోట విద్యార్థులకు సమస్యలు ఉన్న విద్యార్థి పరిషద్ నాయకులు అక్కడ వాలిపోయి సమస్య పరిష్కారానికై చివరి వరకు పోరాడి సమస్య పరిష్కారం చేసే నైజాం ఎబివిపిదనీ తెలియజేశారు. వ్యక్తి నిర్మాణం ద్వారానే దేశ పునర్నిర్మాణం చెయ్యగలం అని ప్రతి వ్యక్తిలో జాతీయ భావాలు నింపుతూ ప్రతి వ్యవస్థలో జాతీయ భావాలున్న వ్యక్తులతో నింపితే దేశం గురించి ఆలోచిస్తూ దేశం కోసం పాటు పడుతూ దేశాన్ని పురోగతి చెందుతుందని చెప్పారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్నటువంటూ 8500 కోట్ల ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కార్యదర్శి శివశంకర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరిప్రసాద్, శేఖర్ యూనివర్సిటీ నాయకులు నరేందర్, కోటి, మోహన్, శివశంకర్, భాస్కర్, అన్వేష్, రాజేష్, రమేష్, పూర్ణ చంద్ర, సాయి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# కదం తొక్కిన కార్మిక (రంగం) లోకం

**కొత్త చట్టాలను ఎత్తివేసి, పాత చట్టాలను అమలు చేయాలి....**

**సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ క్రమబద్ధీకరణ అమలు చేయాలి...**

**వామపక్ష కార్మిక సంఘాలు....**




సికింద్రాబాద్, జూలై 09 (వాయిస్ టుడే ప్రతినిధి): మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు, కార్మిక వ్యతిరేక స్వభావం కలవని వాటిని వెంటనే రద్దు చేయాలని వివిధ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం ఇందిరాపార్కు వద్ద గల ధర్నా చౌక్ లో బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అఖిల భారత సార్వత్రిక సమ్మె పెద్ద ఎత్తున జరిగింది. సుందరయ్య పార్క్ నుండి ఇందిరా పార్క్ వరకు కార్మికులోకం భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సమ్మెలో పలు కార్మిక సంఘాలు, కార్మికులు కదం తొక్కారు. సిఐటియు కేంద్ర కమిటీ సభ్యులు సాయిబాబా, సిఐటి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, సిఐటియు కార్యదర్శి జె వెంకటేష్, సిఐటి నగర్ ఉపాధ్యక్షులు ఏం దశరథ్, సిఐటి నగర సహాయ కార్యదర్శి మల్లేష్, జి రాములు, సౌత్ జిల్లా కార్యదర్శి విటల్ తదితరులు పాల్గొని మాట్లాడారు. కార్మిక వర్గానికి ఉపయోగపడే 44 కార్మిక చట్టాల స్థానంలో కార్మిక చట్టాల సవరణ పేరిట, కార్మికులను కట్టు బానిసలుగా మార్చే ప్రమాదకరమైన కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక లేబర్ కోడ్ లను నాలుగింటిని తెచ్చిన కేంద్ర ప్రభుత్వం వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ చట్టబద్ధ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల తీవ్రంగా మండిపడ్డారు. కొత్త చట్టాలను ఎత్తివేసి పాత చట్టాలను అమలు చేయాలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశించినట్లుగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పని గంటల పెంపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు పరిరక్షించాలనీ, ప్రైవేటీకరణ, యాంత్రికరణ విధానాలను వదులుకోవాలన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికులకు ఉద్యోగ భద్రతలో భాగంగా పెన్షన్, పిఎఫ్, ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలన్నారు. గని, బీడీ కార్మిక చట్టాల పరిరక్షణ, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు క్రమబద్ధీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను బడా పెట్టుబడిదారులకు అమ్మివేసే ప్రైవేటీకరణ విధానాలను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో ఐఎన్టియుసి, సిఐటియు, ఐఎఫ్టియు, ఏఐయుటియుసి, టిఎన్టియుసి, టియుసిఐ, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, బిఆర్టియు, పిఎస్ఐ, యుసిసిఆర్ఐ (ఎం ఎల్), తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ యూనియన్, అపోలో సింధూరి ఫెబర్ సెక్యూరిటీ, ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ ఎక్సైజ్ సెంట్రల్ పోలీస్ ఫోర్స్ పర్సన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పెన్షన్ అసోసియేషన్, జిహెచ్ఎంసి కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ యూనియన్, టిడబ్ల్యూజెఎఫ్ అనుబంధ సంస్థ హెచ్ యూజె సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి.

# లెవెల్ క్రాసింగ్‌ల వద్ద ప్రామాణిక భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలి

## రైలు కార్యకలాపాలలో భద్రతను నిర్ధారించాలి...

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్



సికింద్రాబాద్, జులై 09 (వాయిస్ టుడే ప్రతినిధి): అధికారులు, సిబ్బంది అన్ని లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద ప్రామాణిక భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలని, రైలు కార్యకలాపాలలో భద్రతను నిర్ధారించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ సూచించారు. బుధవారం సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో భద్రతపై వివరణాత్మక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్రవాల్, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6 డివిజన్ల సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి.ఆర్.ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందీప్ మాథుర్ మాట్లాడారు. రైలు కార్యకలాపాల భద్రత గురించి నొక్కి చెబుతూ, రైలు కార్యకలాపాలలో కఠినమైన సమన్వయం, రైళ్లను నడుపుతున్నప్పుడు అనుసరించాల్సిన భద్రతా జాగ్రత్తలను నొక్కి చెప్పారు. జోన్ లోని అన్ని లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, ఖచ్చితంగా పాటించాల్సిన భద్రతా విధానాలపై సిబ్బందికి కౌన్సిల్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. నాన్-ఇంటర్‌లాకింగ్ లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద (ఎల్. సి లు) ప్రమాదాలకు ఎక్కువగా అవకాశం ఉంటుందని, జోన్ లోని అలాంటి ఎల్.సి లను గుర్తించి, సురక్షితమైన రైళ్ల నిర్వహణను నిర్ధారించడానికి, రోడ్డు ట్రాఫిక్ భద్రతను నిర్ధారించడానికి తనిఖీలను ముమ్మరం చేయాలని పేర్కొన్నారు. లోడింగ్‌ల అంశంపై చర్చిస్తూ, ప్రమాద సంఘటనలకు దారితీసే అవకాశమున్న అసమాన లోడింగ్ ను నివారించడానికి సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. లోడింగ్ చేసేప్పుడు లోడింగ్ విధానంకు సంబంధించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించాలని సూచించారు. చిన్నచిన్న సంఘటనలపై చర్చిస్తూ, సంఘటనకు గల కారణాలపై సరైన విశ్లేషణ చేయాలని, రైళ్ల సురక్షితమైన నిర్వహణ కై వ్యవస్థను సరిచేయాలని పేర్కొన్నారు.

ఇటీవల పశువులు రన్ ఓవర్ కేసుల గురించి చర్చిస్తూ, జోన్ వ్యాప్తంగా అలాంటి ప్రమాదాలకు చాలా అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, ట్రాక్ తో పాటు కంచె పనుల నిర్మాణానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. పశువుల బెడద పై ఆర్.పి.ఎఫ్ సిబ్బంది ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ట్రాక్ దగ్గర స్టేషన్ లో పనిచేసేటప్పుడు భద్రతా ప్రమాణాలను పాటించాలని సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికులకు సూచించాలని డిఆర్ఎం లను ఆదేశించారు. జోన్‌వ్యాప్తంగా ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జిలకు (ఎఫ్ఓబి) సంబంధించిన భద్రతా సమస్యలపై చర్చించారు. ఎఫ్ఓబిలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, ఏవైనా లోపాలు కనిపిస్తే వాటిని వెంటనే సరిచేయాలని ఆదేశించారు. తదుపరి అగ్నిమాపక భద్రతా చర్యలు, ట్రాక్ భద్రత, విద్యుత్, సిగ్నలింగ్ అంశాలు మొదలైన వాటిని సమీక్షించారు. పొగమంచు భద్రతా పరికరాల పైనా చర్చించారు. భద్రతా పరికరాలు తగినంత నిల్వ ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.



## ఎన్ హెచ్ఎం సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

తొర్రూరు, జులై 9 వాయిస్ టుడే : జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) కింద కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులర్ చేయాలని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బంది సేవలను క్రమబద్ధీకరించాలన్నారు. 2018లో 510 జీవో ద్వారా నష్టపోయిన ఎన్ హెచ్ ఎం అన్ని కేటగిరీల ఉద్యోగులందరికీ బేసిక్ పే అమలు చేయాలన్నారు.కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన వారికి రూ.10 లక్షల బెనిఫిట్ అందించాలన్నారు. ఏజెన్సీ వ్యవస్థ రద్దు చేసి ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలన్నారు.మహిళా ఉద్యోగులకు 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి. శోభ,బి.ప్రేమలత,కె.శారద, సృజన, డి.జ్యోత్స్న, నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టం రద్దుచేయాలి

### సార్వత్రిక సమ్మెకు టిడబ్ల్యూజేఎఫ్ సంఘీభావం

### కేంద్రం తక్షణమే వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించాలి

### ర్యాలీలో పాల్గొన్న టిడబ్ల్యూజేఎఫ్ నేతలు

హనుమకొండ, వాయిస్ టుడే: వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాలతో పాటు 29 చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్ లను తేవాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తునందున దానికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి జర్నలిస్ట్ ల ఐక్యతను చాటుకున్నామని టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు అన్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు సంఘీభావంగా హనుమకొండ ఏకశిలా పార్కు నుండి హనుమకొండ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించినట్లు హనుమకొండ జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు టీ.వి రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక నల్ల చట్టాలను ఎత్తివేసి దేశంలో వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధంచాలని డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ హనుమకొండలో జాతీయ కార్మిక సంఘాలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక ఏకశిలా పార్క్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకున్న అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపుల చట్టాలతో పాటు 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ఇస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు టీ.వి రాజు తెలియజేశారు. జర్నలిస్టులకున్న వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాల పునరుద్ధరణతో జర్నలిస్టు వృత్తి ప్రమాణాలను కాపాడుకునేందుకు కేంద్రం తక్షణమే వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన నల్ల చట్టాలను ఎత్తివేసే వరకు జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని జాతీయ కౌన్సిల్ సభ్యులు చుంచు ఐలయ్య అన్నారు. ఈ ర్యాలీ, ధర్నా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దామెర రాజేందర్, కోశాధికారి ఇసంపల్లి రమేష్, సంయుక్త కార్యదర్శి ఈర్ల తిలక్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి దాసరి విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు మరుపట్ల శంకర్, పశ్చిమ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు గిరెడ్డి అనిల్, కార్యదర్శి దామెర వెంకటేష్, కోశాధికారి హుస్సేన్ నాయక్, సంపత్ రెడ్డి, కిరణ్, సుమన్, అంకేశ్వరపు రాజేందర్, ఆర్.అశోక్, ఎం.డి బస్, రాందాస్ పాల్గొన్నారు.

## మోడీ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి

### ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి

### బొట్ల చక్రపాణి పిలుపు




హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను కార్మిక కర్షకులు ఐక్యంగా తిప్పి కొట్టాలని ఆల్ హమాలి వర్కర్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి కార్మిక కర్షకులకు పిలుపునిచ్చారు. బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా హనుమకొండ జిల్లా కమలాపురం సబ్ స్టేషన్ నుండి బస్టాండ్ వరకు కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం చక్రపాణి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి కార్మికులపై కక్షగట్టి దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మార్చి యజమానులకు కట్టు బానిసల్లాగా చేయాలని చూస్తుందని ఆయన మండిపడ్డారు. ఈ కొత్త చట్టాలు అమల్లోకి వస్తే కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, పని భద్రత లాంటివి ఏవీ లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పని గంటలు 12 గంటలకు పెంచాలని చూస్తున్నారని, అందులో భాగంగానే 10 గంటలకు పెంచారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వీరికి ప్రమాద బీమా ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని చక్రపాణి డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఇవ్వాలని, పెరుగుతున్న ధరలను అరికట్టాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా కార్మిక కోడ్లను రద్దుచేసి ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాన్ని నిలిపి వేయకపోతే కార్మికుల ఆగ్రహం గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దాసరి రవీంద్ర, ఉచిత తిరుపతి, పుల్ల అనిల్, సుదర్శన్, ఎడ్ల శ్రీనివాస్, విజేందర్, కొండ రాజ్ కుమార్, పుల్ల రాములు, చింతం పోశాలు, నీరటి కుమార్, మేడిపల్లి రాజు, సుక్క రవి, పాక కుమార స్వామి, మేడిపల్లి అశోక్, సురేష్ రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకురాలు తోట జానకమ్మ ప్రథమ వర్ధంతి



ఖమ్మం: జూలై 9 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సిపిఎం సీనియర్ నాయకులు తోట సత్యమయ్య సతీమణి, సిపిఎం సీనియర్ నాయకురాలు తోట జానకమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఖమ్మం జిల్లా కేంద్రంలో,ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం కట్టకూరులో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మదూరి వెంకటేశ్వరరావు, రామ్ శెట్టి అంజయ్య, రిటైల్ ఉపాధ్యాయులు తోట సుకన్య వెంకటేశ్వర్లు,కట్టకూరు మాజీ సర్పంచ్ తోట వెంకటేశ్వర్లు, వెంకన్న, ఆంజనేయులు, నాగేశ్వరరావు, సుధాకర్ ,రామారావు, సత్యనారాయణ ,వెంకన్న ,అంజయ్య, శ్రీను, నాగరాజు , కోటయ్య, అంజయ్య, తదితరులు పాల్గొని అమరజీవి జానకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## కుట్టుమిషన్లను పంపిణీ చేసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయం, జులై 9: నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రోజు క్రిస్టియన్ మైనార్టీ శాఖ ద్వారా మంజూరైన ఏడు కుట్టు మిషన్లను లబ్ధిదారులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం తెలంగాణ మహిళలను కోటి మందిని కోటీశ్వర్లు గా చేయడమే ప్రధాన ఉద్దేశమని అన్నారు. మహిళ సహాయక సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇప్పించి, సోలార్ ప్లాంట్లను ఇన్స్టాల్ చేసి విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రభుత్వంకే అద్దెకు ఇవ్వాలని చేశారు, దీని ద్వారా మహిళలకి ప్రభుత్వం అద్దే చెల్లిస్తుందని అన్నారు. మహిళలకు మంచి వ్యాపారమని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జక్రాన్ పల్లి తహసిల్దార్, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, జక్రాన్ పల్లి మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, క్రిస్టియన్ మైనార్టీ శాఖ అధికారులు, లబ్ధిదారు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికచట్టాలను పరిరక్షించుకోవాలి

## తొర్రూరులో కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మె జయప్రదం




తొర్రూరు, జులై 9 వాయిస్ టుడే : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరును ఎండగట్టేందుకు కార్మికులంతా ఐక్య పోరాటాలతో కార్మిక చట్టాలను పరిరక్షించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్, టియుసిఐ జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు వెంకటాచారి, ఏఐకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఉడుగుల లింగన్న, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రామచంద్రు లు డిమాండ్ చేశారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఆల్ ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మె లో భాగంగా స్థానిక పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనం నుండి గాంధీ సర్కిల్ మీదుగా బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక సంక్షేమ చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టే విధంగా సంస్కరణలు చేస్తుందని అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి 4 కోడ్లుగా కుదించారని విమర్శించారు. కార్మికుల సంఘం పెట్టడం సమ్మెలు చేసే అవకాశం లేకుండా చేశారని సమ్మె చేస్తే సస్పెండ్ చేసి కేసులు పెట్టే విధంగా పొందుపరిచారని విమర్శించారు. యాజమాన్యాలకి అనుకూలంగా 4 లేబర్ కోడులు తీసుకువచ్చారని.. ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారని దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అటు వ్యవసాయ రంగాన్ని ఇటు వ్యవసాయ అనుబంధం ఉపాధి హామీ రంగాన్ని దెబ్బతీసే విధంగా పార్లమెంటు నిర్ణయాలు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అరాచక విధానాలకు వ్యతిరేకంగా పోరాడి కార్మిక చట్టాలను రక్షించుకోవాలని కార్మికులందరూ సంఘటితంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సార్వత్రిక సమ్మె కార్యక్రమంలో సిపిఎం పార్టీ తోరూర్ మండల కార్యదర్శి ఎం డి యాకుబ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఆంజనేయులు, శ్యామ్, రామచంద్రు, కిరణ్, శ్రీరాం పుల్లయ్య, కొమ్మనబోయిన యాకయ్య, సాయిమల్లు, దొనక దర్గయ్య, తిమ్మిడి రవి, గూడేల్లి ఎల్లయ్య, మంగళపల్లి మల్లయ్య, మున్సిపాలిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్, మహేందర్, బిక్షపతి, రామస్వామి, హెచ్ యాకయ్య, ధరావత్ బిక్షపతి, సాయిలు, ఊడుగుల లింగయ్య లేక మల్లయ్య, కొండ సుధాకర్, ప్రభాకర్, శ్యాంసుందర్, పల్లె వెంకటేష్, ఇసంపల్లి యాకన్న, మంగళపల్లి నాగరాజు, మధు, పందుల మహేష్, కొండా రాము, అంగన్వాడీలు శైలజ, పద్మ, సురేఖ, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య, మోహన్, తదితరులు పాల్గొన్నారు.



## సమ్మెలో పాల్గొన్న ఇన్సూరెన్స్ సిబ్బంది

కోదాడ, జూలై 9. (వాయిస్ టుడే ప్రతినిధి): ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదాడ LIC ఆఫీస్ లో ఒక రోజు సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో ICEU కోదాడ బ్రాంచి సెక్రటరీ కన్నయ్య మాట్లాడుతూ LICలో క్లాస్ 3ఉద్యోగుల నియామకాన్ని వెంటనే చేపట్టాలని 1996బ్యాచ్ వారికీ పాత పెన్షన్ అమలు చేయాలనీ LIC ప్రీమియం మీద GST తీసివేయాలని, కనీస వేతనం 26000 ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమం లో ICEU ప్రెసిడెంట్ విజయశంకర్ కోశాధికారి శ్రీనివాస్ సువర్ణ రాణి కరుణ ఉపేందర్ రామకృష్ణ ప్రసాద్ రవికుమార్ శివ శ్రీనివాస్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ అందజేత



రామకృష్ణాపూర్ జులై 9(వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ 1990–91 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ .30 వేల విలువైన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను అందజేశారు. బుధవారం పాఠశాలలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా క్యా తనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, మందమర్రి మండల విద్యాధికారి దత్తు మూర్తి చేతుల మీదుగా ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, మండల విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు శుద్ధమైన తాగునీటిని అందించేందుకు పూర్వ విద్యార్థులు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని పాఠశాల చదివిన ఇతర విద్యార్థులు కూడా పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధికి అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థాయికి చేరుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్ .శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోమల, పూర్వ విద్యార్థుల కమిటీ కన్వీనర్ లక్ష్మణ్ మూర్తి, కో కన్వీనర్లు బావండ్ల పెల్లి శ్రీనివాస్, ఈదునూరి సారంగరావు, పి. రమాదేవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## బాల్ చందర్‌ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి ఎల్లారెడ్డి పెట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం బండ లింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలచందర్ యాదవ్ ఇంటికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం వెళ్లి పరమర్శించారు. ఆ భగవంతుడి దయవలన త్వరగా కోలుకుంటావని ఆదైర్యపడవద్దు దైర్యంగా ఉండాలని బాలచందర్ యాదవ్ కు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు దోమ్మాటి నర్సయ్య దైర్యం చెప్పారు. న్యూరాలజిస్ట్ డాక్టర్ చెప్పిన విదంగా మందులు టైమ్టూ టైం వేసుకోవాలనీ అయన సూచించారు. బ్రేన్ లో బ్లడ్ ప్యాట్ అయ్యి అనారోగ్యానికి గురై ఆసుపత్రి లో చికిత్స పొంది ఇటివల తన ఇంటికి ఇరిగి వచ్చి బాల్ చందర్ యాదవ్ రెస్ట్ తీసుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకొన్న బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, ఏం సి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి, గంట బుచ్చాగౌడ్, మెండె శ్రీనివాస్ యాదవ్, అంజిరెడ్డి, ఎల్లాగౌడ్, చంద్రయ్య, బుచ్చి రెడ్డి, గ్రామ శాఖ అద్యక్షులు బాల్ రాజు, రమేష్ గౌడ్, తదితరులు వెళ్లి పరమర్శించారు.

## రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం దరఖాస్తులకు గడువు ఈ నెల 12 వరకు పొడిగింపు

### సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 9: రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కార్పోరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రం నుండి సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసై మెయిన్స్ కు హాజరవుతున్న అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణ కు గతంలో ఇచ్చిన గడువు తేదీ ఈనెల 7వ తేదీతో ముగిసిపోయింది. అయితే అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు ఈ నెల 12వ తేదీ వరకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. సివిల్స్ ప్రిలిమ్స్ లో పాసైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 12వ తేదీలోగా దరఖాస్తులు అన్లైన్ లో సమర్పించాలని కోరారు. అలాగే సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన సింగరేణి ఉద్యోగుల పిల్లలకూ రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నట్లు తెలిపారు.

**ఇదీ నేపథ్యం:** గతేడాది రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించారు. గతేడాది 140 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వీరికి ఒక్కొక్కరికి సింగరేణి సంస్థ లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహక నగదును అందజేసింది. వీరిలో 20 మంది మెయిన్స్ లోనూ పాసై ఇంటర్వ్యూకి ఎంపిక కాగా వారికి కూడా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ప్రోత్సాహకాన్ని అందించింది. ఇదే విధంగా ఈ ఏడాది కూడా తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది.

## ప్రభుత్వ పాఠశాలలో ఔషధ మొక్కల స్థాపన

హుజూర్ నగర్ జులై 9 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజుర్ నగర్ స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో ఔషధ మొక్కలను నాటడం జరిగింది. పర్యావరణంలో భాగంగా ప్రతి స్కూలు పచ్చదనంతో పాటు ఔషధ మొక్కల గురించి ప్రతి పిల్లవానికి తెలియపరచాలని ఉద్దేశంతో ఈ మొక్కలను విశ్రాంత డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ రఫీయుద్దీన్ సూచనల మేరకు ఔషధ వనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయప్రద, మెంటార్ టీచర్ జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యాయురాలు శైలజ, సీజిఆర్ అడ్మిన్ ఆఫీసర్ అనుదీప్, సిజిఆర్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య, ఫీల్డ్ కో ఆర్డినేటర్ కత్తి కోటయ్య, మరియు స్కూల్ ఎర్త్ లీడర్స్, యంగ్ ఎర్త్ లీడర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.







# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సన్నాహాలు

**మండల స్థాయి అధికారులతో అవగాహన సదస్సు**

**ఇందిరమ్మ ఇళ్లకు తహశీల్దార్ కార్యాలయంలో 200 చెల్లిస్తే ఇసుక కూపన్లు జారీ చేస్తాం: తహశీల్దార్ సునీతా ఎలిజబెత్**

ముదిగొండ మండలం జూలై 9 వాయిస్ టుడే : ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు నిర్మించేందుకు సన్నాహాలు వేగవంతం చేసింది. ఇంటి స్థలం ఉన్న వారికి రూ.5లక్షల ఆర్థిక సహాయం అందజేసి ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసేలా ప్రణాళిక అమలు చేస్తోంది ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి మండలంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తికాగా, ఓ మోడల్ ఇంటి నిర్మాణం పై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా మండల కేంద్రంలో రూ.5లక్షలతో అధికారులు ఓ మోడల్ ఇంటిని నిర్మించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై బుధవారం ఎంపీడీఓ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సెక్రటరీలు,సుతారి మేస్త్రీలు,కార్మికులతో మండల స్థాయి అధికారుల బృందం వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై అవగాహన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేశారు.లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న రూ.5లక్షల ఆర్థిక సహాయంతో 450 ఎస్ఎఫ్టి వరకు 600 వరకు ఎస్ఎఫ్టీ విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకోవాలని 5 లక్షల వరకే ప్రభుత్వం ఇస్తుందని గృహ నిర్మాణ శాఖ ఉప కార్య నిర్వహణాధికారి సాయిరాం రెడ్డి మరియు అధికారులు సూచించారు. అనంతరం తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరగకుండా అవసరమైన ఇసుక సరఫరాపై దృష్టి సారిస్తామని లబ్ధిదారులకు ఎన్ని ట్రాక్టర్ల ఇసుక అవసరమో హౌజింగ్ శాఖ ఏఈ గుర్తించి ఇచ్చే లేఖ ఆధారంగా తహశీల్దార్ కార్యాలయంలో కూపన్ జారీ చేస్తామని తెలిపారు.ఈ కూపన్ ఆధారంగా మూడు రోజుల్లోగా మండలానికి కేటాయించిన రీచ్ నుంచి ఇసుక తరలించుకోవాలని చెప్పారు. రీచ్ల నిర్వహణ బాధ్యత మహిళా సంఘాలకు అప్పగించగా లబ్ధిదారులు ప్రతీ ట్రాక్టర్ లోడ్ ఇసుకకు రూ.200 తహసీల్లో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఇందులో రూ.100 మహిళా సంఘాలకు, గ్రామపంచాయతీ, గ్రామీణ అభివృద్ధి శాఖకు రూ.50 చొప్పున అందుతాయని చెప్పారు. కాగా, ఉదయం 6నుంచి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే రీచ్ల నుండి ఇసుక తరలింపునకు అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సునీతా ఎలిజబెత్,గృహ నిర్మాణ శాఖ ఉప కార్య నిర్వహణాధికారి సాయిరాం రెడ్డి, ఎంపీడీఓ బండి భాస్కర్ రావు, ఏఈ.బి సతీష్,ఎంపీఓ.వాల్మీకి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కులను హరించివేస్తున్న కేంద్రం



**కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న 'మోడీ సర్కార్'పై తిరగబడాలి**

**ప్రైవేటీకరణ ముప్పునుంచి ప్రభుత్వ సంస్థలను రక్షించుకుందాం**

**కార్మికులు, కర్షకులు, ఉద్యోగులపై ముప్పేటదాడికి పాల్పడుతున్న కేంద్రం**

**విపక్షాల జిల్లా నేతలు ఎస్ కె సాబీర్ పాషా, మచ్చ వెంకటేశ్వర్లు**


**కొత్తగూడెంలో భారీ ర్యాలీ విజయవంతమైన సార్వత్రిక సమ్మె**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 9: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షణ, ప్రజా హక్కులను కాలరాస్తూ పాలనా సాగిస్తోందని, కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు, చట్టాలు అన్నివర్గాలకు గుదిబండగా మారుతున్నాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు అన్నారు. కేంద్రప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేఖ విధానాలు, కార్మికచట్టాల సవరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు, ఫెడరేషన్ల ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటీ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులు బుధవారం స్వచ్ఛందంగా సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె సందర్భంగా పట్టణంలోని ఓల్డ్ డిపో సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడారు. ఐదు దశాబ్దాల క్రితం పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం యాజమాన్యాలకు, కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులుగా మార్చివేసిందని, కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో కార్మికులు పనిగంటలు పరిమితి హక్కు, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, కనీసవేతనాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఎనిమిది గంటల పనివిధానాన్ని రద్దు చేసి శ్రమ దోపిడీకి కేంద్రం తెరలేపిందని విమర్శించారు. ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పని కల్పించి, రూ.600కూలి చెల్లించాలని విపక్షాలు డిమాండ్ చేస్తుంటే కేంద్రం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. రైతాంగా వ్యతిరేఖ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా జరిగిన సుదీర్ఘ ఉద్యమం సందర్భంగా స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్రం ఆ హామీలను అమలుచేయకుండా దేశ రైతాంగాన్ని మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ కార్మికులు, ఉద్యోగులకు ఉపాధి లేకుండా చేస్తోందని, ప్రజలకు చెందాల్సిన సహజ వనరులను పెట్టువాడిదారీ వర్గాలకు కట్టబెడుతోందని విమర్శించారు. కేంద్రం తీసుకువచ్చిన జోవో 21తో లక్షలాది మంది మోటారు కార్మికులు నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయని, ధరల భారంతో పేద, మధ్యతరగతి వర్గాలు సతమతమవుతుంటే కేంద్రానికి చీమకుట్టినట్లైనా లేదన్నారు. కేంద్రం తీరుకు నిరసనగా జరిగిన సమ్మె విజయవంతమైందని, ఈ సమ్మె కేంద్రానికి గుణపాఠం కానుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్రకుమార్, కంచర్ల జమలయ్య, వంగ వెంకట్, వాసిరెడ్డి మురళి, భూక్యా శ్రీనివాస్, రమణమూర్తి, సిపిఎం, సిఐటియు నాయకులు ఏజే రమేష్, మధు, భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, న్యూ డెమోక్రసీ, మాస్ లైన్, ఇఫ్టూ, టియుసిఐ నాయకులు సంజీవ్, మల్లికార్జున్, సారంగపాణి, సురేందర్, యాకుబ్ శావలి, కెచ్చెల రంగయ్య, కందగట్ల సురేందర్, ఏఐటీయూసీ నాయకులు గౌనె మని, విజయలక్ష్మి, అమర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఆధార్ క్యాంపుకు విశేష స్పందన

**మండలాల వారీగా ఆధార్ క్యాంపులు**

**అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 9: కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మెగా క్యాంపుకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది అని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించు మెగా ఆధార్ క్యాంపును అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ప్రారంభించారు. ఆధార్ వివరాల నవీకరణ, చిన్నపిల్లల బయోమెట్రిక్ నమోదు, చిరునామా మార్పులు, మొబైల్ నెంబర్ అనుసంధానం వంటి సేవలు ఒకే చోట అందుబాటులో ఉండటంతో పెద్ద ఎత్తున ప్రజలు మెగా ఆధార్ క్యాంపుకు విచ్చేసి సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున మెగా ఆధార్ క్యాంప్ కు ప్రజలు తరలివచ్చారని, వారికి అనుగుణంగా కావలసిన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి బృంద సభ్యులు ఆదార్ సమస్యలపై తగిన పరిష్కారాలు చూపించారన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, వారి సౌకర్యార్థం ప్రతి మండల కేంద్రంలో ఆధార్ క్యాంపును నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పెద్ద ఎత్తున ప్రజలు ఆధార్ నవీకరణ సవరణకు వస్తున్నందువలన ప్రతి మండలంలో షెడ్యూల్ వారిగా ఆధార్ క్యాంపులు ప్రజలకు మరింత సౌకర్యంగా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని 23 మండలాల్లో వేర్వేరు తేదీల్లో ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

జూలై 10, 11 తేదీలలో కొత్తగూడెం, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, జులూరు పాడు, చండ్రుగొండ మండలాలకు కలెక్టర్ కార్యాలయంలోని నవభారత్ హాలులో ఆధార్ సేవలు అందించనున్నారు.

జూలై 14, 15, 16 తేదీలలోభద్రాచలం, బుర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం మండలాలకు భద్రాచలం ఆర్డీఓ కార్యాలయంలో,

యెల్లందు, టెకులపల్లి, అల్లాపల్లి, గుండాల మండలాలకు యెల్లందు మున్సిపల్ కార్యాలయంలో క్యాంపులు జరుగుతాయి. జూలై 15, 16, 17 తేదీలలో దమ్మపేట ఎంపీడీఓ కార్యాలయంలో దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మరియు అస్వారాపేట మండలాలకు,

మణుగూరు ఎంపీడీఓ కార్యాలయంలో మణుగూరు, ఆస్వాపురం, పినపాక కారకగూడెం మండలాలకు క్యాంపులు నిర్వహించనున్నారు. ప్రతి కేంద్రంలో అవసరానికి తగిన విధంగా ఆధార్ కిట్లు అందుబాటులో ఉంచి వేగవంతంగా సేవలు అందించేలా అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లాలో ప్రజలు ఆధార్ సమస్యలను పరిష్కరించుకునే వరకు నిరంతరంగా ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజియన్ యు ఐ డి ఐ అసిస్టెంట్ మేనేజర్ మహమ్మద్ సౌభన్, జిల్లా ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వర రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక,కర్షక హక్కుల సాధనకు పోరాటాల మార్గం

## మల్లు లక్ష్మి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




హుజూర్ నగర్ జులై 09( వాయిస్ టుడే ప్రతినిధి ): దేశంలో కార్మిక కర్షక హక్కుల సాధనకు పోరాటాల మార్గమని కర్షక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకునే వరకు ఐక్య పోరాటం సాగించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అలాగే పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీర్ మల్లికార్జున్ వివిధ ప్రజాసంఘాల శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం దేశవ్యాప్త సమ్మె సందర్భంగా హుజూర్ నగర్ పట్టణంలో ఐఎన్ టియుసి ఆధ్వర్యంలో సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్ టియు,బి ఆర్ ఎస్ కె వి సంఘాలు ఎంపీడీవో ఆఫీసు నుండి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం జరిగిన సభలో ఇరువురు మాట్లాడుతూ.150 సంవత్సరాల క్రితం 8 గంటల పని విధానం కావాలని కార్మికులు అనేక పోరాటాలు సాగించారని, పోరాటాల ఫలితంగా అమలైన ఎనిమిది గంటల పని విధానాన్ని నేడు కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం 12 గంటలకు మార్చేందుకు నాలుగు లేబర్ కోళ్ల తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాల రాసిందన్నారు.మోడీ 11 సంవత్సరాల కాలంలో స్వతంత్రం వచ్చిన తర్వాత ఎన్నడు లేని విధంగా అనేక దఫాలు దేశవ్యాప్తంగా సమ్మెలు,బందులు జరిగాయన్నారు.ఈపోరాటం పాలకుల తీరుకు నిదర్శనమన్నారు నిదర్శనమన్నారు.ఇటీవల కాలంలో రైతాంగానికి సంబంధించిన మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చిందన్నారు. రైతులు,కార్మికులు, వ్యవసాయ కూలీలు బిజెపి ఇతర పార్టీలు 14 నెలల సుదీర్ఘ పోరాటంచేశాయన్నారు.750 మంది వరకు చనిపోయారని, చివరకు గతించడం లేక మోడీ ఆనల్ల చట్టాలను వెనక్కి తీసుకుందన్నారు.ఈదేశంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తర్వాత అంత పెద్ద పోరాటం ఈ రైతాంగ పోరటమన్నారు.చట్టాలను వెనక్కి తీసుకున్న దొడ్డి దారిని అమలు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు.కార్మిక, కర్షక చట్టాలను కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలతో ముందుకు పోవాలన్నారు.మోడీ పాలన అంతవరకు, కార్మిక, కర్షక హక్కులు సాధించుకునే%శీ%తవరకు ఈ పోరాటాలు ఆగన్నారు. ఈసభ శీలం శ్రీను,బెల్లంకొండ గురవయ్య, మేళ్లచెరువు ముక్కంటి,జడ శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈసభలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లావల రాములు,రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఫోటు లక్ష్మయ్య,బి ఆర్ ఎస్ కె వి అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, మహిళా సమైక్య రాష్ట్ర కార్యదర్శి ఉత్సల సృజన,తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం,బ్లాక్ ఐ ఎన్ టి యుసి నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి,తంగేళ్ల వెంకటచంద్ర, గుండు వెంకటేశ్వర్లు,పోసనబోయిన హుస్సేన్, తురక వీరయ్య,శీలం వెంకన్న,వీరబాబు,పాశం రామరాజు ఎలక సోమయ్య గౌడ్, ఎస్కే సైదా,ఇంటి తిరుపయ్య, చలిగంటి జానయ్య, చెవ్వాది సైదులు,రేపాకుల మురళి చిన్న%శీ% వీరమల్లు,తుమ్మ కొమ్మయోన,ఇందిరాల త్రివేణి, కాకి అజయ్,చంద్రం,కోటేశ్వరరావు, రేపాకుల వీరస్వామి, చింతకాయల మల్లయ్య, చింతకాయల పర్వతాలు,కొప్పెర లాలయ్య, సప్పిడి సావిత్రి,గడ్డం వెంకటమ్మ, శాంతరాజ్యం, చింతల వెంకటమ్మ, సుశీల, కుమారి, లక్ష్మయ్య, దేవకరణ, సైదులు, రేణుక, చింతకాయల సీతయ్య తదితరులు పాల్గొన్నారు.



## వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### – చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల... జూలై 9(వాయిస్ టుడే)నవాబ్ పేట్ మండలం ఎమ్మెల్యే స్వగ్రామం చించల్ పేట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి పాల్గొన్న చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య.ఈ వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వారు మొక్కలు నాటి, నీరు పోశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా సమస్యలను గుర్తిస్తూ... ప్రజలకు అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలనే ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే వన మహోత్సవ కార్యక్రమంతో పాటు ప్రజా అవసరాలను గుర్తించి చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులు ఎప్పటికప్పుడు చర్చించి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతున్నారని తెలిపారు. ప్రతి ఇంటికి రెండు మొక్కలను నాటాలి అన్నారు.

పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి, యూనిఫార్మ్, టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్ మరియు పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏ ఇబ్బందులు కలగకుండా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం నవాబ్ పేట్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన 5లక్షల విలువ గల 13 చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇంటి స్థలాల కోసం కృషి చేస్తా

### –జగిత్యాల జిల్లా టీయూడబ్ల్యూజే సభలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్

జర్నలిస్టుల కష్టాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి గాను టీయూడబ్ల్యూజే సంఘానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హామీ ఇచ్చారు. బుధవారం నాడు జగిత్యాల పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాలులో జరిగిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) జగిత్యాల జిల్లా తృతీయ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వృత్తి ధర్మాన్ని నిర్వర్తించే జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా టీయూడబ్ల్యూజే కోరుతున్న జర్నలిస్టుల హెల్త్ కార్డులు, ఇంటి స్థలాలు, ఇళ్ల మంజూరీకి తాను ప్రత్యేక కృషి చేస్తానని మంత్రి భరోసా ఇచ్చారు. జర్నలిస్టులకు, ప్రభుత్వానికి మధ్య స్నేహ పూర్వక సంబంధాలుంటేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ మాట్లాడుతూ, ఏ ప్రభుత్వం నుండి కూడా ఏనాడూ జర్నలిస్టులు గొంతెమ్మ కోరికలు ఆశించలేదని, కేవలం తమ జీవితాలకు భరోసాను ఆశించినట్లు ఆయన స్పష్టం చేసారు. వృత్తిలో మానసిక ఒత్తిళ్లకు గురయ్యే జర్నలిస్టుల కోసం ఆరోగ్య పథకాన్ని ప్రవేశ పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందన్నారు. అలాగే ఏళ్ళ తరబడి ఆర్థిక కష్టాల మధ్య దుర్భర జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టుల ఇంటి స్థలాలు, ఇళ్ల కోరికను తీర్చాలని విరాహత్ అలీ కోరారు. ఇంకా ఈ సభలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్, మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్సీ ఎల్. రమణ, టీయుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్, మహారాష్ట్ర స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ అధ్యక్షుడు గుండారి శ్రీనివాస్,

జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ వసంత, మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతి, టీయుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేందర్ కుమార్, ఎలగందుల రవీందర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ లతో పాటు దాదాపు 400మంది జర్నలిస్టులు హాజరయ్యారు.

## జాతీయ సమ్మె విజయవంతం - ఉద్యోగుల ఐక్యతకు నిదర్శనం!

### బ్యాంకుల ప్రైవేటీకరణను విరమించుకోవాలి



కరీంనగర్, జూలై 09(వాయిస్ టుడే): నూతన కార్మిక చట్టాలు, బ్యాంకుల ప్రైవేటీకరణ, ఉద్యోగ భద్రత, పెన్షన్ హక్కులు, మరియు గ్రామీణ బ్యాంకుల భవిష్యత్ గురించి ఆందోళన వ్యక్తం చేస్తూ, గ్రామీణ బ్యాంక్ ఉద్యోగుల సంఘాలు దేశవ్యాప్తంగా జూలై 9, 2025 న జాతీయ సమ్మె నిర్వహించాయి. ఈ సందర్భంగా టిజిబిఓఏ, టిజిబిఈయు ఆధ్వర్యంలో గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు కరీంనగర్ లోని టిజిబి ప్రాంతీయ కార్యాలయం వద్ద సమ్మె చేపట్టారు.ఈ సందర్భంగా ప్రాంతీయ మేనేజర్ బాలనాగుకు తమ డిమాండ్లను వివరించి వినతిపత్రాన్ని అందజేశారు.ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం గ్రామీణ బ్యాంకుల ప్రైవేటీకరణ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి. 28 రాష్ట్ర స్థాయి గ్రామీణ బ్యాంకులను స్పాన్సర్ బ్యాంకుల నుండి విడదీసి జాతీయ గ్రామీణ బ్యాంకును ఆపెక్స్ బాడీగా ఏర్పాటు చేయాలి . గ్రామీణ బ్యాంకులలో 30,000 కంటే ఎక్కువ ఖాళీల భర్తీ కి వెంటనే నియామక ప్రక్రియ ప్రారంభించాలి .ప్రమోషన్ విధానాన్ని జాతీయ బ్యాంకులతో సమానంగా అమలుపరచాలి. కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వు తేది 04-09-2019 ప్రకటన ప్రకారం కాంట్రాక్ట్ / పార్ట్ టైం / దినసరి కార్మికులకు వేతనాలను చెల్లించాలి మరియు పర్మినెంట్ చేయాలి . ఎన్ పి ఎస్ ను రద్దు చేసి అందరికీ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి అని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగుల ఐక్యత స్పష్టంగా తెలుస్తుందని అంతేకాకుండా ప్రభుత్వానికి తగిన సూత్రీకరణ కోసం మా డిమాండ్లను తక్షణమే పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నామని, ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని యూనియన్ నాయకులు అన్నారు ఇప్పటికైనా ఈ విధానాలను విరమించుకోనట్లయితే పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టిన రోజే దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తిరుపతి, వేణుమాధవ్, ప్రవీణ్ రెడ్డి, కిరణ్ ప్రశాంత్,బాలకిషన్, రమేష్, సరస్వతి, భూపేందర్, మెరుగు ప్రవీణ్, శేఖర్ పాల్గొన్నారు.



## జున్నా సోలార్ సిస్టమ్స్ లిమిటెడ్ ను ప్రారంభించిన చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల... జూలై 9(వాయిస్ టుడే)షాబాద్ మండలం హైతాబాద్ గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "జున్నా సోలార్ సిస్టమ్స్ లిమిటెడ్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య . ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వ్యాయామశాల ను ప్రారంభించిన సీఐ చర మంద రాజు

హుజూర్ నగర్ జులై 09 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలో కొత్త బస్టాండ్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన సంజయ్ ఫిట్నెస్( జిమ్) వ్యాయామశాలను హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి చరమంద ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కాలంలో ప్రతీ ఒక్కరి ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవితానికి వ్యాయామం తప్పనిసరి అని మానసిక దృఢత్వంతో పాటు శారీరక దృఢత్వం కూడా అందరికి అవసరమని ప్రతిరోజు వ్యాయామం చేయటం వల్ల ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

కరీంనగర్,జూలై 09( వాయిస్ టుడే): నగరంలోని వ్యవసాయ మార్కెట్ రోడ్డులో బాబు జగ్జీవన్ రామ్ భవనానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సుడా నిధులు 15 లక్షలు కేటాయించామని గత ప్రభుత్వంలో పనులు మొదలు పెట్టినప్పటికీ అసంపూర్తిగా ఉండడం జరిగిందని జగ్జీవన్ రామ్ కమిటి సభ్యుల కోరిక మేరకు టెండర్ ప్రక్రియ జరిపి పనులు చేపట్టామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి శంకరయ్య,వెన్న రాజామల్లయ్య, గొర్రె రాజయ్య, దండు అంజయ్య, బండారి వేణు గోపాల్, సంపతీ అశోక్, గాజుల రాజ్ కోటి, వడ్లురి లక్ష్మణ్, కాంపెల్లి కీర్తి కుమార్,దీకొండ షేకర్, కల్వలా రాంచంద్రం, జీడీ రమేష్,గాలి అనిల్ కుమార్,మొహమ్మద్ మీరజ్, మసుమ్ ఖాన్,ముల్కలా కవిత, అస్తపురం తిరుమల, దండు వరలక్ష్మి పాల్గొన్నారు.





## విద్యార్థులను ప్రోత్సహించేందుకే బ్యాగ్స్ పంపిణీ

### ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి విద్యాబోధన

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 9ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను ప్రోత్సహించేందుకే ఏపిరాక్ మైనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత బ్యాగులను అందజేస్తుందని ఆ సంస్థ మార్కెటింగ్ మేనేజర్ మునిరాజ్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంతో పాటు విలాసాగర్, వెంకట్రావుపల్లి లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఏపీ రాక్ మైనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచితంగా బ్యాగులను పంపిణీ చేశారు. బోయినపల్లిలో ఏర్పటు చేసిన సమావేశంలో మండల విద్యాధికారి శ్రవణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు దీటుగా విద్య బోధన అందిస్తున్నట్లు తెలిపారు . ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు ,ఉచిత నోటుబుక్కులు, యూనిఫార్మ్ తో పాటు మధ్యాహ్న భోజనం అందిస్తుండగా విద్యార్థులకు ఉన్న బ్యాగుల కొరత ను ఏపీరాక్ మైనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు తీర్చడం అభినందనీయమని అన్నారు. అనంతరం మార్కెటింగ్ మేనేజర్ మునీరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుపై శ్రద్ధ పెట్టి మంచిగా చదువుకొని ఊరికి, తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకొచ్చి ఉన్నత స్థానాలు చేరుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల ఆధ్వర్యంలో ఏపిరాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్, సేల్స్ మేనేజర్ స్వప్న తెలంగాణ ఏపీ డీలర్ ఉమాకాంత్ ప్రధానోపాధ్యాయులు బోలగం శ్రీనివాస్ , జలంధర్ ,రామారావు, నారోత్తం రెడ్డి ,బోయినపల్లి ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు , గసికంటి శ్రీనివాస్, జగన్ మోహన్ రావు, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు

## రోడ్డెక్కిన యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నాగుల వంశీ గౌడ్

### కొదురుపాక నీలోజిపల్లిలో బస్సులు ఆపడం లేదంటూ రోడ్డుపై బైఠాయింపు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 9 ని ఆర్టీసీ బస్సులు ఆగకపోవడం వల్ల నిత్య ప్రయాణికులు పడుతున్న అవస్థలపై... గ్రామస్థుల ఆవేదన తారాస్థాయికి చేరి వేములవాడ కరీంనగర్ ప్రధాన రహదారిపై బైఠాయించారు. బోయిన్పల్లి మండలానికి చెందిన ముంపు గ్రామాలైన కొదురుపాక మరియు నీలోజిపల్లి గ్రామాల రహదారి మీదుగా కరీంనగర్ మరియు రాజన్న సిరిసిల్ల వెళ్ళే ఆర్టీసీ బస్సులు ఎప్పటికప్పుడు పోతున్నప్పటికీ, ఈ గ్రామాల్లో బస్సులు ఆగకపోవడం ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోంది. ప్రతిరోజూ స్కూల్, కాలేజీకి వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ప్రజలు, గ్రామ నాయకులు గత కొంతకాలంగా అధికారులను, ప్రజాప్రతినిధులను పలుమార్లు వినతులు చేసినా... ఎలాంటి పరిష్కారం రాకపోవడంతో ఆక్రోశం వ్యక్తం చేస్తూ ధర్నాకు దిగారు. రోడ్డుపై బస చేసి బస్సులు ఆగాలంటూ నినాదాలు చేసిన గ్రామస్థులు, తాత్కాలికంగా రాకపోకలకు అంతరాయం కలిగించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, ప్రజలను సముదాయించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బోయిన్పల్లి ఎఎస్ఐ రాజయ్య, కానిస్టేబుల్ రమేష్ తదితరులు గ్రామస్థులతో చర్చించి, అతి త్వరలోనే బస్సులు ఆపేలా సంబంధిత అధికారులకు నివేదించనున్నట్లు హామీ ఇచ్చారు.



## స్తంభం పల్లి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 9 : బోయినపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య వివరాలపై ఆర తీశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి చిన్నారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు

## కరీంనగర్‌లో ఘనంగా ఎబివిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కరీంనగర్, జూలై 09(వాయిస్ టుడే): అఖిల భారతీయ విద్యార్థి పరిషద్ 77వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు కరీంనగర్ లో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రామ్ బాబు పాల్గొని విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొని అనంతరం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రామ్ బాబు మాట్లాడుతూ ప్రపంచంలోనే విద్యార్థుల కోసం జాతీయవాదం కోసం పనిచేస్తున్న ఏకైక అతిపెద్ద విద్యార్థ సంఘం ఏబీవీపీ అని,దేశంలో జాతీయ భావాలు విద్యార్థుల్లో నింపాలని మరియు అలాగే కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశంలో ఉన్న విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న సంస్థ ఏబీవీపీ అని అన్నారు. జులై 9 1949 ఢిల్లీ యూనివర్సిటీలో కొంతమంది విద్యార్థులతో ప్రారంభమైన విద్యార్థి సంఘం 56 లక్షల మెంబర్షిప్ తో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా కొనసాగుతుంది. జాతీయ జెండా కోసం ఈ దేశం కోసం ఎంతో మంది ఏబీవీపీ కార్యకర్తలు ప్రాణ త్యాగాలకు వెనకాడకుండా దేశం కోసం ధర్మం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని వారు అన్నారు. జాతీయస్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకు ఎక్కడ ఏ సమస్య ఉన్న అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ముందు వరుసలో ఉండి పోరాడుతుందని అన్నారు తెలంగాణ ఉద్యమంలో కూడా నా రక్తం నా తెలంగాణ అనే పేరుతో 20వేల యూనిట్ల రక్తదానం చేసి ఉద్యమానికి ఊపిరి పోసిందని మరియు అలాగే తెలంగాణ రణభేరి పేరు మీద విద్యార్థులందర్నీ తెలంగాణ రాష్ట్రం కోసం ఏకం చేసిందని అన్నారు. వివేకానందుని మాట ఏబీవీపీ బాట మన ఉద్దేశంతో విద్యార్థులని సత్ప్రవర్తన దేశభక్తి వైపు మలుపుతున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అనిఅన్నారు. స్వామి వివేకానంద అంబేద్కర్ భగత్ సింగ్ కలలుగన్న ఆశయాల కోసం ఏబీవీపీ పని చేస్తున్న అన్నారు. ఈ దేశం కోసం జాతీయత కోసం పోరాడిన భరతమాత బిడ్డలని ఏబీవీపీ ఎప్పుడు స్మరించుకొని వారి స్ఫూర్తితో విద్యార్థుల్లో దేశభక్తి జాతీయభావన నింపడానికి ఏబీవీపీ ఉన్నప్పుడు పనిచేస్తుందని అన్నారు, మరొకసారి విద్యార్థులందరికీ 77వ జాతీయ విద్యార్థి దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ప్రముఖ్ గిరి బాబు,జిల్లా కరీంనగర్ కన్వీనర్ పూసాల విష్ణు, నగర కార్యదర్శి బామాండ్ల నందు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వర్ధన్, విగ్నేష్, నగర కార్యకర్థులు వంశీ, నాగ రాజు, విష్ణు, ఆకాష్, ప్రకాష్, విష్ణు, యోగేష్ పాల్గొన్నారు.

## దేశవ్యాప్త కార్మికుల సంఘాల సమ్మెకు టీ డబ్ల్యూ జే ఎఫ్ మద్దతు

### సమ్మెలో పాల్గొన్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు




జమ్మికుంట జూలై 9 (వాయిస్ టుడే): బుధవారం రోజు దేశవ్యాప్తంగా తలపెట్టిన జాతీయ కార్మిక సంఘాల సమ్మెకు మద్దతుగా జమ్మికుంట పట్టణంలో జరిగిన సమ్మెలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నియోజకవర్గ కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతూ సమ్మెలో పాల్గొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల యోహాన్, ఏబూసి సంపత్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలతో కార్మికులకు ఏ విధంగా అయితే నష్టం వాటిల్లుతుందో అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా 44 కార్మిక చట్టం ప్రకారం అన్యాయం జరుగుతుందని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాలను వెనక్కి తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే జర్నలిస్టులకు ఉన్నటువంటి రైల్వే పాసులను రద్దుచేసి ఇప్పటివరకు పునరుద్ధరించలేదని , రైల్వే పాస్ లను వెంటనే ప్రారంభించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, జిల్లా నాయకులు ఎండి ఖాజా ఖాన్, వలిపిరెడ్డి శ్రీనివాస్,కందుకూరి రాజు, అంబాల శ్రీరామ్, పెద్ది సంతోష్, ఖండెం .వంశీకృష్ణ, బడుగు రవికుమార్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో అట్టహాసంగా 'సైకిళ్ల పంపిణీ'

**అతి త్వరలో ప్రభుత్వ స్కూల్ విద్యార్థులందరికీ 'మోదీ కిట్స్" ఇస్తా**

**విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్**

**నేను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ పిల్లలకు సైకిళ్లు అందిస్తా: బండి సంజయ్**

**సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక సైకిల్**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, జూలై 09(వాయిస్ టుడే): కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలోకేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ టెన్త్ చదివే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమానికి హాజరయ్యారు. మొత్తం 20 వేల సైకిళ్లను స్వయంగా కొనుగోలు చేసిన బండి సంజయ్ వాటిని దశల వారీగా పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,అదనపు కలెక్టర్ అశ్విని, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి కరీంనగర్ టౌన్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ సమాజానికి సేవ చేయాలనే మాలో ఎప్పటికప్పుడు స్ఫూర్తినింపిన నాయకుడు ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ. వారి బాటలో నడుస్తూ మాకు చేతనైనంత సాయం చేస్తున్నాం. ఈ సైకిళ్ల పంపిణీ ఆలోచన ఇచ్చిందే జిల్లా కలెక్టర్. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో బాలికలకు సైకిళ్లు ఇస్తే బాగుంటుందని కలెక్టర్ ప్రతిపాదించారు. ఆ ఆలోచనతోనే ఈరోజు టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు పంపిణీ చేస్తున్నం. ఇవి ప్రభుత్వ నిధులు కావు. అట్లని నేను కోట్లు ఖర్చు పెట్టేంత సంపన్నుడిని కాదు. మా దగ్గరకు వచ్చిన కొందరు కార్పొరేట్ కంపెనీల యాజమానులను మీరు సంపాదించిన సొమ్ములో కొంత సీఎస్సార్ ఫండ్ కింద ఇవ్వాలని కోరితే వారు సానుకూలంగా స్పందించి ఆ నిధులు అందిస్తే వాటితో సైకిళ్లను కొని మీకు పంపిణీ చేస్తున్నా. నేను కూడా చిన్నప్పటి నుండి మీలాగే పేదరికంలో పెరిగిన. ఇక్కడే కాపువాడలో పుట్టి పెరిగిన. తినడానికి ఇబ్బంది పడ్డ. మా తల్లిదండ్రులు మమ్ముల్ని ఎంతో కష్టపడి చదివించారు. మీలాగే అనేక కష్టాలు పడ్డ. మీ అమ్మనాన్నల్లాగే మా అమ్మనాన్న కూడా వంట చేయడానికి, చదివించడానికి నానా కష్టాలు పడ్డవాళ్లే. కష్టపడి ఈ స్థాయికి వచ్చిన. కష్టాలు తెలిసిన వ్యక్తిని కాబట్టే మీరు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో రోల్ మోడల్. ఒడిశా నుండి వచ్చి కష్టపడి పనిచేస్తూ మీ అందరికీ స్ఫూర్తిగా ఉన్నారు. పోలీస్ కమిషనర్ బీహార్ నుండి ఇక్కడికి వచ్చారు. ఆయన తండ్రి మిలటరీలో పనిచేశారు. క్రమశిక్షణతో ఎదిగి వచ్చారు. వీళ్లే కాదు. మహాత్మాగాంధీ, అంబేద్కర్, మోదీ కూడా పేదరికం నుండి ఎదిగిన వాళ్లే. ముఖ్యంగా అంబేద్కర్ ఎన్ని కష్టాలు అనుభవించారో, అంటరానితనాన్ని ఎదుర్కొన్నారే మాటల్లో చెప్పలేం. ఇప్పుడు మీ కష్టాలను తీర్చడానికి మోదీ ఉన్నాడు. మా హయాంలో ఆదుకునే వాళ్లే లేరు. మోదీ ప్రభుత్వం విద్యా రంగానికి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728 కోట్లు మాత్రమే కేటాయిస్తే ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28 వేల 650 కోట్ల రూపాయలు కేటాయించింది. అంటే యూపీఏతో పోలిస్తే విద్యా రంగానికి నిధుల కేటాయింపు రెట్టింపు పెరిగింది. ఈ 11 సంవత్సరాల్లో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8 లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశామంటే విద్యా రంగంపై మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇన్ని నిధులు ఖర్చు చేస్తున్నా విద్య అనేది 1976 వరకు రాష్ట్ర ప్రభుత్వాల నిధుల విషయానికొస్తే రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్రం కూడా నిధులు కేటాయిస్తుంది. అయితే పాఠశాలలను నడిపే బాధ్యతను, స్థానిక భాషలో పాఠ్యంశాలు బోధించే అంశాలను అమలు




చేయాల్సింది మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే. ఎందుకంటే కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో విద్యా రంగం ముందుకు సాగుతుందనే నమ్మకంతోనే ఈ జాతీయ విద్యా విధానాన్ని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈరోజు మీకందిస్తున్న సైకిళ్లు మోదీ గిఫ్ట్. అతి త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు అతి త్వరలో "మోదీ కిట్స్"ను అందజేయబోతున్నాం. ఎన్ని వేల మంది ఉన్నా, ఎన్ని లక్ష ల మంది ఉన్నా వాళ్లందరికీ మోదీ కిట్స్ ను అందిస్తా. మీ తల్లిదండ్రులు ఎంతో పేదరికంలో ఉంటూ మిమ్ముల్ని కష్టపడి చదివిస్తున్నారు. భవిష్యత్తులు ఉన్నత స్థానంలోకి రావాలని కలలు కంటున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని తలదించుకుని చదవాలి. బాగా చదివి తల ఎత్తుకు తిరిగేలా బతకాలి. మిమ్ముల్ని చదివించేందుకు మీ తల్లిదండ్రులు పడుతున్న బాధలను గుర్తు చేసుకుంటూ బాగా చదవాలి. ఎందుకంటే ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్నప్పుడు ప్రజలు పడుతున్న బాధలను కళ్లారా చూసిన. ఇయాళ నేను ఎంపీగా గెలిచానంటే అందులో 50 శాతం ఓట్లు పిల్లలు తమ కుటుంబ సభ్యులపై ఒత్తిడి తెచ్చి ఒట్లు వేయించుకుని పువ్వు గుర్తుపై ఓటేసేలా చేశారు. నామీద ఇంత అభిమానం కురిపిస్తున్న పిల్లల రుణం ఏ విధంగా తీర్చుకోవాలని నిరంతరం ఆలోచిస్తున్నా. మనస్పూర్తిగా నాకు చేతనైనంతా ఈ సమాజానికి, పిల్లలకు సేవ చేస్తున్నా. అందులో భాగంగానే ఈ సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి చేస్తా, నేను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను అందజేస్తా. మోదీ కిట్స్ కూడా అందజేస్తా. ఇది నా హామీ. సైకిల్ తీసుకున్న వాళ్లంతా నెల రోజుల తరువాత ఆ సైకిల్ ను పూర్తిగా ఫిట్ చేయించుకోవాలి. మీ భవిష్యత్తుకు సైకిల్ ను వాడుకోండి. ఆయురోగ్యాలంతో నిండు నూరేళ్లు వర్ధిల్లుతూ మిమ్ముల్ని కన్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నా అన్నారు. టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ బండి సంజయ్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం మా అందరికీ ఆదర్శం. ఇతర ప్రజా ప్రతినిధులు కూడా స్ఫూర్తిగా తీసుకుని దేశవ్యాప్తంగా విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చయాలనే ఆలోచనను తీసుకొచ్చారు. పేదరికం నుండి వచ్చిన మోదీ చాయ్ అమ్ముతూ ప్రధానిగా ఎదిగారు. బండి సంజయ్ కూడా సామాన్య కుంటుంబం నుండి వచ్చి కేంద్ర మంత్రి అయ్యారు. నేను కూడా పేద కుటుంబం నుండి వచ్చి ఈ స్థాయికి ఎదిగాను. మాతృభాషలో చదువుకున్నా ఇబ్బంది లేదు. ఇంగ్లీష్ ఎప్పుడైనా నేర్చుకోవచ్చు. సిన్సియర్ గా చదువుకుంటే అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చనే విషయాన్ని గుర్తుంచుకోవాలి అన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే విద్యార్థినీ, విద్యార్థులందరికీ 20 వేల సైకిళ్లను ఇవ్వడం గొప్ప విషయం. ఈ క్రెడిట్ అంతా కేంద్ర మంత్రిదే. పిల్లలకు మొదటి ఆస్తి సైకిల్. నాకు కూడా చిన్నప్పుడు సైకిలే నా ఆస్తి. ఆటోలు, బైకులు, కార్లపై స్కూల్ కు వెళ్లి ట్రాఫిక్ కు కారణం కంటే సైకిల్ పై స్కూల్ వెళ్లడమే మంచిది. దీనివల్ల ఎవరిపై ఆధారపడకుండా సమయానికి స్కూల్ కు వెళ్లి వచ్చే అవకాశముంది. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు సైకిల్ అలవాటు చేయాలి. తద్వారా ఫిజికల్ ఫిట్ నెస్ కూడా ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఒక్క మాటలో చెప్పాలంటే సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక సైకిల్. మీ అంతా బాగా చదివి టెన్త్ క్లాస్ ఫలితాల్లో అగ్రగామిగా నిలవాలి. అట్లాగే భవిష్యత్తులో బాగా చదువుకుని గొప్ప వాళ్లు కావాలని, సమాజంలో మంచి వ్యక్తులుగా రాణించాలని కోరుతున్నా అన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ఇది చాలా గ్రాండ్ ప్రోగ్రాం. భేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో కేంద్ర మంత్రి ప్రతిపాదన చేశారు. ఇంత తొందరగా కార్యరూపం దాల్చేలా చేయడం చాలా గొప్ప విషయం. మనస్పూర్తిగా కేంద్ర మంత్రికి అభినందనలు చెబుతున్నా. నాకు సైకిల్ చాలా ఇష్టం. నా ఇంటర్వ్యూలో కూడా ఈ అంశంపై మాట్లాడిన. సైకిల్ పై జాగ్రత్తగా వెళ్లాలి. లేకుంటే ప్రమాదాలు జరిగే ప్రమాదముంది కావున విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి అన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే విద్యార్థులకు సైకిల్ ఇవ్వాలనే ఆలోచనను కేంద్ర మంత్రి బండి సంజయ్ తొలుత మాతో పంచుకున్నారు. ఒక చిన్న ఆలోచన ఇంత పెద్ద కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా గొప్ప విషయం. అది కేంద్ర మంత్రికే చెల్లింది. టెన్త్ విద్యార్థులకు స్పెషల్ క్లాసులుంటాయనే ఉద్దేశంతో వారికి ఆర్థిక భారం కాకుండా ఉండేలా ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం. ఇందులో భాగస్వాములం కావడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. అదనపు కలెక్టర్ అశ్వినీ మాట్లాడుతూ సైకిళ్లను అందజేయడం వల్ల పిల్లలకు సమయం ఆదా అవుతుంది. తల్లిదండ్రులకు రవాణా ఖర్చుల భారం తగ్గుతుంది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎప్పటికీ కేంద్ర మంత్రికి రుణపడి ఉంటారు అన్నారు. ఈ కార్యక్రమంలో

మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ మేయర్లు, డి.శంకర్, సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, ఆర్డీవో, డీఈవోతోపాటు పలువురు అధికారులు హాజరయ్యారు.

# గంజాయి ముఠా గుట్టు రట్టు చేసిన జమ్మికుంట పోలీసులు

**భారీగా 15 కిలోల గంజాయి పట్టివేత – సిబ్బందిని అభినందించిన ఏ సి పి మాధవి**

జమ్మికుంట జూలై 9 (వాయిస్ టుడే): జమ్మి కుంట పట్టణము లోని ఎఫ్ సీఐ గోడౌన్ సమీపములో నిషేధిత గంజాము అమ్మటానికి వస్తారని నమ్మదగిన సమాచారం రాగ ఇట్టి విషయాన్ని వెంటన్ పై అధికారులకు తెలియ చేసి ఎఫ్ సి ఐ గోడౌన్ సమీపములో పేట్రోలింగ్ కోసం వెళ్ళాము సాయత్రం 17.15 గంటలకు పై నలుగురు వ్యక్తులు అనుమానస్పందంగా రెండు బైకులపై కనిపించగా మమ్ములను చూసి పారిపోవుటకు ప్రయత్నించగా వారిని పట్టుకొని వివరాలను అడగగా వారు తమ వివరాలను చెప్పినారు. వారి చేతులలో వు ప్లాస్టిక్ కవర్లను తీసుకొని విప్పి పరిశీలించగా అందులో ఎండి పోయిన ఆకులు పువ్వులు ఘాటైన వాసనతోకనిపించినాయి మాకు అట్టిపదార్థం చూడగానే గంజాయి వలే కనిపించగా పోలీస్ వారు పంచులమైన మమ్మలను విచారించమని కోరగా మాకు ఎండీ.అఫ్రీడ్ తండ్రి బాబు మియా. ఏజ్: 23 , క: ములిమ్,గ్రామం భీంపల్లి కమలాపూర్ మండలం సెల్



9951926453 అని చెప్పినాడు. అతని చేతిలో ప్లాస్టిక్ కవర్ తీసుకొని పరిసీలించగా అందులో ఎండి పోయిన ఆకులు మరియు పువ్వులు మాలైన వాసనతోకనిపించినాయి ఇది ఏమిటని అడగగా గంజాయి అని చెప్పి నా జల్సాలకు డబ్బులు సరిపోక ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో గంజాయి అమ్మితే ఎక్కువ డబ్బులు వస్తాయని గత ఆరు నెలలుగా నేను మరియు నా స్నేహితులు 1) పాశం, తరుణ్ రావు కరీంనగర్, 2) జనగాం శశి ప్రీతం %శీ% తీగలగుత్తపల్లి. కరీంనగర్, 3)బండి పూర్ణ చందర్ కుమార్ కిసాన్ నగర్, కరీంనగర్ అను వారలము కలిసి గంజాయిని ఎక్కువ మోరాదులో కొనుగోలు చేసి చిన్న చిన్న పాకెట్లు చేసి గంజాయి తాగే వారికి ఎక్కువ రేట్ కు అమ్మి కొంటు వుంటాము. అందాక నెల రోజుల రోజుల క్రితం మేము నలుగురము కలిసి ఆంధ్ర రాష్ట్రానికి చెందిన పీలేర్ లో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయిని తీసుకొని వచ్చి ఇక్కడే పంచుకొని అమ్మి లాభ పడ్డాము. ఈరోజు కూడా నేను మరియు ముగ్గురు స్నేహితులము కలిసి లము కల్పి ఆంధ్ర రాష్ట్రానికి వెళ్లి తిరిగి సీలేర్ లో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి (5) ప్యాకెట్ లలో ఎండు గంజాయిని పెట్టుకొని రెండు నల్ల బ్యాగులలో నింపుకొని రెండు బైక్ ల మీద ఇక్కడకు వచ్చి అట్టి గంజాయిని పంచుకోవడానికి తీసుకొని వెళ్లామని అనుకుంటుండగా పోలీస్ వారువచ్చి పట్టు కొన్నారు అని చెప్పాడు. అతని చేతిలో వున్న గంజాయి ప్యాకెట్ ను మాతో వచ్చిన కిరానా షాప్ యజమాని తన డిజిటల్ వెయింగ్ మెషిన్ తో కొలవగా 1.400 గ్రాముల బరువు వున్నది దాని విలువ అంద 35000/- విలువ కలిగి ఉండును. తూకు తర్వాత అట్టి వ్యక్తి వద్ద వున్న ఫోన్ వివో %28 5+% ఆండ్రాయిడ్ మొబైల్ 9951926453 2 5 2 0457) స్వాధీనము చేసికున్నారు.